## బాలల సంరక్షణపై శాఖల సమన్వయంతో చర్యలు



డ్రగ్స్, బాల్య వివాహాలు లేని గ్రామాలే లక్ష్యం. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

12లో


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 30, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు


# ఏఐతో మెరుగైన బోధనకు బాటలు

**విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి**



**నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29** మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఎంఈఓ లు, స్కూల్ అసిస్టెంట్లు ,ఎమ్మార్పీలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు ఉద్దేశించి" ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన బోధన" పై ఏర్పాటు చేసిన వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 8వ పేజీలో...

# ఓటర్ల నమోదు షురూ



**జాబితా రూపకల్పనకు నోటిఫికేషన్ జారీ**

- నవంబర్ 6 దరఖాస్తులకు తుది గడువు
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన
- ఓటర్ల నమోదుపై దృష్టి సారించనున్న రాజకీయ పక్షాలు

2వ పేజీలో...

**ప్రభాతవార్త, నడిగూడెం :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్ సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ జాబితా రూపకల్పనకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. మంగళవారం నుండి ఓటర్ల నమోదు ప్రారంభమైంది. పట్టభద్రులు తమ ఓటును ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ ఎమ్మెల్సీ స్థానం 2027 మార్చిలో ఖాళీ కానుంది. ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సంవత్సరం నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించారు. అర్హత కలిగిన పట్టభద్రులంతా ఫారం18 ద్వారా నవంబర్ ఆరవ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఓటు హక్కు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న పట్టభద్రులంతా తిరిగి దరఖాస్తులు చేసుకోవాలి. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరిస్తారు. డిసెంబర్ 25వ తేదీలోగా క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిష్కరిస్తారు. డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తారు. 2021 లో రూపొందించిన ఓటర్ల జాబితాలో నమోదైన ఓట్లను 2024 మే 27న జరిగిన ఉప ఎన్నిక సమయానికి ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే తగ్గింది. 2021లో 5,05,565 మంది ఓటర్లు నమోదు కాగా 2024లో జరిగిన ఉప ఎన్నిక సమయానికి 4,63,839 ఓటర్లు నమోదయ్యారు.




# తెర వెనుక ఉన్నదెవరో.?

2వ పేజీలో...

**భూభారతిలో భూభాగోతం..**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** భూముల రికార్డుల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న వేళ.. భూభారతి పోర్టల్లో చోటుచేసుకున్నట్లు వెలుగులోకి వస్తున్న కొన్ని భూ బదలాయింపులు యాదాద్రి భువనగిరి జిల్లాలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. పట్టాదారుల నుంచి దరఖాస్తు లేకపోయినా భూముల పేర్లు మారడం.. మరణించిన వ్యక్తి పేరున్న భూమి మరో వ్యక్తికి బదలాయింపైనట్లు రికార్డుల్లో కనిపించడం.. పాస్‌బుక్‌లో కొనుగోలు వివరాలు ఉన్నప్పటికీ సంబంధిత పత్రాలు కనిపించకపోవడం వంటి అంశాలు రెవెన్యూ రికార్డుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**యాదాద్రిలో సంచలనాలు**

- నిన్న ఈడీ, సిట్ అటాచ్‌మెంట్ భూముల వ్యవహారం..
- నేడు పట్టాదారుల ప్రమేయం లేకుండానే పట్టా మార్పులు
- మరణించిన పట్టాదారు భూమి సైతం మరో వ్యక్తి పేరుకు బదలాయింపు
- ఫేక్ చలాన్లతో గతంలో వేలాది సేల్ డీడ్స్..
- రూ.3.90 కోట్ల ప్రభుత్వ నిధులపై ఆరోపణలు
- భూభారతి పోర్టల్‌లో అసలు దరఖాస్తే లేకుండా పేర్లు ఎలా మారాయి?
- తహసీల్దార్ నివేదికతో రెవెన్యూ రికార్డుల భద్రతపై కొత్త ప్రశ్నలు

## కొండమడుగు సమీపంలో రైలు ప్రమాదం

**రైలు ఢీకొన్న సంఘటనలో 350 పైగా గొర్రెలు మృతి**



16లో

- బాధితుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల, ఎమ్మెల్యే కుంభం, దూదిమెట్ల బాలరాజు ..
- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

# తెర వెనుక ఉన్నదెవరో..?

## భూభారతిలో భూ భాగోతం..

**మొదటి పేజి తరువాయి** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో వెలుగుచూసిన తాజా వ్యవహారం ఈ అనుమానాలను మరింత పెంచుతోంది. భూభారతి పోర్టల్‌లో ఎలాంటి లావాదేవీ చేయలేదని, ఎలాంటి దరఖాస్తు సమర్పించలేదని పేర్కొన్న పట్టాదారుల భూముల పేర్లు మారినట్లు రాజాపేట తహసీల్దార్ జి. రవికిరణ్‌కుమార్ భువనగిరి ఆర్డీఓకు సమర్పించినట్లు చెబుతున్న నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం.

### మరణించిన పట్టాదారు భూమి కూడా..

తహసీల్దార్ బి/608/2026, సెప్టెంబర్ 3 ,2026 పేర్కొన్న వేదికలోని అంశాల ప్రకారం.. సర్వే నంబర్ 319/ఎ/1లోని భూమి ఆగస్టు 20 వరకు బింగి మల్లయ్య పేరుతో ఉన్నట్లు, ఆగస్టు 21న బింగి కరుణాకర్ పేరుకు మారినట్లు పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే మల్లయ్య భూభారతి పోర్టల్‌లో ఎలాంటి లావాదేవీ చేయలేదని, ఎలాంటి దరఖాస్తు కూడా సమర్పించలేదని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

ఇదే తరహాలో సర్వే నంబర్ 329/యు/2లోని భూమి తొలుత ప్రొద్దుటూరి జ్ఞానేశ్వర్ పేరుతో ఉండగా, ఆగస్టు 21న కరుణాకర్ పేరుకు మారినట్లు నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. రికార్డుల పరిశీలనలో జ్ఞానేశ్వర్ మరణించిన వ్యక్తిగా గుర్తించినట్లు కూడా నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో అసలు పట్టాదారు నుంచి దరఖాస్తు లేకుండానే, మరణించిన వ్యక్తి పేరున్న భూమి సైతం మరో వ్యక్తి పేరుకు ఎలా మారింది? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పాస్‌బుక్‌లో కొనుగోలు.. డాక్యుమెంట్లు ఎక్కడ..

కరుణాకర్ పేరుతో రెండు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ద్వారా భూమి కొనుగోలు చేసినట్లు పాస్‌బుక్‌లో నమోదు ఉన్నప్పటికీ.. సంబంధిత డాక్యుమెంట్లు కనిపించకపోవడం కూడా తహసీల్దార్ నివేదికలో పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది. అదేవిధంగా కరుణాకర్ పేరుతో నమోదైన మరికొంత భూమికి సంబంధించి కొనుగోలు ఆధారాలు కనిపించకపోవడం, భూభారతి పోర్టల్‌లో ఈ మార్పులు ఏ మాడ్యూల్ ద్వారా నమోదయ్యాయి? అన్న అంశంపై స్పష్టత లేకపోవడం వ్యవహారాన్ని మరింత కీలకంగా మార్చింది.

### ఫేక్ చలాన్ల వ్యవహారం, రూ.3.90 కోట్లపై ఆరోపణలు..

చల్లూరు వ్యవహారంతో పాటు గతంలో వెలుగుచూసిన నకిలీ చలాన్ల వ్యవహారం కూడా ఇప్పుడు చర్చకు వస్తోంది. జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల రెవెన్యూ యంత్రాంగాన్ని కుదిపేసిన ఈ వ్యవహారంలో పెద్ద సంఖ్యలో సేల్ డీడ్స్ నకిలీ చలాన్లతో నమోదైనట్లు ఆరోపణలు వెలువడ్డాయి. సుమారు 1,080 డాక్యుమెంట్లకు సంబంధించి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ.3.90 కోట్ల మేర నిధులు దారి మళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో 22 కేసులు నమోదైనట్లు సమాచారం. అయితే ఈ కేసుల వెనుక ఉన్న పూర్తి వ్యవహారం, బాధ్యులపై తీసుకున్న తదుపరి చర్యలు, కీలక పాత్రధారుల వివరాలపై పూర్తిస్థాయి స్పష్టత అవసరమనే ప్రశ్నలు కొనసాగుతున్నాయి.

### గుండాల ఘటనతోనూ కలకలం...

ఇటీవల గుండాల మండలంలోనూ పట్టాదారుల ప్రమేయం లేకుండా భూ రికార్డుల్లో మార్పులు జరిగాయన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని సంబంధిత సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడంతో పాటు స్థానిక తహసీల్దార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సమాచారం.చల్లూరు, గుండాల ఘటనలతో పాటు గతంలో వెలుగుచూసిన నకిలీ చలాన్ల వ్యవహారాలు కలిపి చూస్తే.. భూ రికార్డుల నిర్వహణ, ఆన్‌లైన్ బదలాయింపుల పర్యవేక్షణ, అధికారిక అనుమతులు, డిజిటల్ లావాదేవీల భద్రతపై సమగ్ర పరిశీలన అవసరమనే అంశం ముందుకు వస్తోంది.

### భూభారతిలో పేర్లు ఎలా మారాయి..

### పట్టాదారు దరఖాస్తు చేయలేదు,

లావాదేవీ జరిగినట్లు ఆధారాలు లేవు,కొన్ని సందర్భాల్లో రిజిస్ట్రేషన్ పత్రాలపై ప్రశ్నలు,మరణించిన వ్యక్తి పేరున్న భూమి సైతం బదలాయింపులు, కొన్ని భూములకు కొనుగోలు ఆధారాలు కనిపించక పోవడం, అయితే అసలు మార్పులు ఏ మాడ్యూల్ ద్వారా జరిగాయి? ఎవరి లాగిన్ ద్వారా నమోదయ్యాయి? ఏ స్థాయిలో అనుమతులు జారీ అయ్యాయి? మార్పులకు సంబంధించిన డిజిటల్ ఆనవాళ్లు ఏమిటి? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

### తెర వెనుక ఉన్నదెవరు..

తహసీల్దార్ స్థాయి నివేదికలోనే ఇలాంటి అంశాలు ప్రస్తావనకు వచ్చిన నేపథ్యంలో.. సంబంధిత రెవెన్యూ రికార్డులతో పాటు భూభారతి పోర్టల్ సాంకేతిక లాగ్‌లు, లాగిన్ వివరాలు, దరఖాస్తుల చరిత్ర, అనుమతి ప్రక్రియను ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. అసలు పట్టాదారుల నుంచి దరఖాస్తులు లేకుండానే పేర్లు మారడానికి కారణాలేమిటి? వ్యవస్థలో సాంకేతిక లోపమా? మానవ తప్పిదమా? లేక నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించారా? అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది. చల్లూరు ఘటన ఒక్కటేనా? లేక మరిన్ని భూ బదలాయింపులు కూడా ఇదే తరహాలో జరిగాయా? అన్న కోణంలో సమగ్ర పరిశీలన జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. భూమి యజమానికి తెలియకుండానే రికార్డుల్లో పేరు మారినట్లు తేలితే.. సాధారణ రైతు తన భూమి రికార్డుల భద్రతపై ఎలా నమ్మకం పెట్టుకోవాలన్న ప్రశ్న సహజంగానే ముందుకు వస్తోంది. అందువల్ల చల్లూరు వ్యవహారంతో పాటు గతంలో వెలుగుచూసిన భూ బదలాయింపులు, నకిలీ చలాన్ల వ్యవహారాలపై సాంకేతిక, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ రికార్డులను సమన్వయంతో పరిశీలించి పూర్తి వాస్తవాలను వెలికి తీయాల్సిన అవసరం ఉంది.

---

# చల్లూరు భూభారతి పోర్టల్‌లో భూముల బదలాయింపుపై అనుమానాలు

**..రాజాపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

రైతుకు సంబంధం లేకుండానే పట్టా భూములు ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్ కావడం రాజాపేట మండలంలో వరుసగా మూడు వెలుగులోకి వచ్చాయి. రాజాపేట మండలం చెల్లూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇతర జిల్లాల్లో కూడా అక్రమ బదలాయింపు చేపట్టినట్లు, సీసీఎల్ఏ లోని కంప్యూటర్ ఎన్ఐసి విభాగంలో ఈ తప్పిదాలు జరిగినట్లు ప్రాథమికంగా బయటపడింది. భూభారతి చట్టాన్ని ప్రశ్నిస్తూ జరుగుతున్న ఈ మోసాలను అరికట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరికొందరు రైతులు కూడా బలైపోయే ప్రమాదం నెలకొంది. చల్లూరు గ్రామంలోని ..సర్వే నంబర్ 319/ఈ 9/1లో 1.32 ఎకరాలు.. బింగి మల్లయ్య పేరు మీద ఉండగా, ..2026 ఆగస్టు 21న ఎలాంటి లావాదేవీ లేదా భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తు లేకుండానే బింగి కరుణాకర్ పేరుకు బదలాయింపు జరిగినట్లు.. గుర్తించారు. ఈ వివరాలు భూభారతి పోర్టల్‌లోని ఎన్‌కంబరెన్స్‌లో ప్రతిబింబిస్తున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. అదేవిధంగా ..సర్వే నంబర్ 329/ఏ /2లో 4.09 ఎకరాలు.. పట్టాదారు ప్రొద్దుటూరి జ్ఞానేశ్వర్ పేరుపై ఉండగా, ఆగస్టు 21న అదే భూమి బింగి కరుణాకర్ పేరుకు బదలాయింపైనట్లు అధికారులు గుర్తించారు. ఈ బదలాయింపుకు కూడా అసలు పట్టాదారు ఎలాంటి లావాదేవీ లేదా దరఖాస్తు చేయలేదని నివేదికలో పేర్కొన్నారు. వివరాల పరిశీలనలో ప్రొద్దుటూరి జ్ఞానేశ్వర్ మృతి చెందినట్లు కూడా వెల్లడైంది. మరోవైపు, బింగి కరుణాకర్ ఆగస్టు 21న ..సర్వే నంబర్ 108/64/2లో 0.01 ఎకరం.. మహేశ్వర్ లక్ష్మి నుంచి డాక్యుమెంట్ నంబర్ ..1069/2026.. ద్వారా, అలాగే ..సర్వే నంబర్ 402/ఈ /1/2లో 0.01 ఎకరం.. భవాని నుంచి డాక్యుమెంట్ నంబర్ ..1071/2026.. ద్వారా కొనుగోలు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. మొత్తం 0.02 ఎకరాలు ఆయన పట్టాదారు పాస్‌బుక్‌లో ప్రతిబింబించాల్సి ఉండగా, అవి పాస్‌బుక్‌లో కనిపించడం లేదని తెలిపారు. ఇదిలా ఉండగా, బింగి కరుణాకర్ పేరుపై ప్రస్తుతం ..సర్వే నంబర్ 319/ఎస్ /1/1లో 1.32 ఎకరాలు, సర్వే నంబర్ 329/ఠి/2/1లో 4.09 ఎకరాలు.. నమోదై ఉన్నట్లు పరిశీలనలో తేలిందని నివేదిక పేర్కొంది. అయితే ఈ భూములు భూభారతి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఏ మాడ్యూల్ ద్వారా కొనుగోలు చేయబడినవి లేదా ఆమోదించబడినవి కాదని అధికారులు గుర్తించారు. ఈ అంశంపై తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజాపేట తహసీల్దార్ భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి నివేదిక సమర్పించారు.

---

# ఓటర్ల నమోదు షురూ

**మొదటి పేజి తరువాయి**

ఓటర్ల సంఖ్య తగ్గింది. 41,726 ఓట్లు తగ్గాయి. ఈసారి అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేసే దిశగా వివిధ రాజకీయ పక్షాలు దృష్టి సారించనున్నాయి. ప్రతి ఓటు కూడా ఎంతో విలువైనందున గ్రాడ్యుయేట్స్ అందరిని ఓటర్లుగా నమోదు చేసే దిశగా వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగనున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాల సూచనల మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని గ్రాడ్యుయేట్ ఓటర్లను నమోదు చేయించనున్నారు. గ్రామాల్లో గ్రాడ్యుయేట్స్ వివరాలను సేకరించి అందరూ దరఖాస్తులు చేసుకునేలా చర్యలు చేపట్టనున్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. 2024లో జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా ఆయా జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి ఓటర్ల నమోదును బట్టి పోలింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఎంతోమంది తమ సొంత జిల్లాల్లో ఉండడం లేదు. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల నేపథ్యంలో ఇతర జిల్లాల్లో ఉంటున్నారు. ఒకవేళ ఓటరుగా నమోదు అయినప్పటికీ పోలింగ్ సమయానికి అందుబాటులో లేకపోవడంతో పోలింగ్ శాతం కూడా తగ్గుతుంది. ఈ క్రమంలోనే వివిధ రాజకీయ పక్షాల నాయకులు అర్హులైన గ్రాడ్యుయేట్స్ అందరిని ఓటర్లుగా నమోదు చేసే దిశగా ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లనున్నారు. ఇది ఇలా ఉండగా వివిధ రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యారు. గెలుపు గుర్రాలకు టికెట్లు ఇచ్చేందుకు అభిప్రాయ సేకరణ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో 12 జిల్లాలు ఉన్నందున అభ్యర్థులు ఏ జిల్లా వారైనా పోటీ చేయవచ్చు. ఈ క్రమంలోనే ఆయా పార్టీల అధిష్ఠానాలు గెలుపొందే వారికి టికెట్లు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇక ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల హడావుడి ప్రారంభం కానుంది.

---

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజాపేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



రాజాపేట మండలంలో ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా సింగారం గ్రామంలో ప్రజలను కలుసుకున్న బీర్ల ఐలయ్య గ్రామస్థులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు సకాలంలో అందేలా పి ఏ సి ఎస్ లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే అంశాలపై అప్రమత్తంగా ఉండాలని, సహకార సంఘాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోలి రవికుమార్, ఎంపీడీఓ కూతల నాగవేణి, ఏ డి ఏ పద్మజ,ఆత్మ డివిజన్ చైర్మన్ గనగండ్ల సుధాకర్, పిఏసిఎస్ చైర్మన్ నమిలా మహేందర్ గౌడ్, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, ఎం.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, సర్పంచులు ఎమ్మా శిరీష నాగరాజు, కోయ మధు,, ఠాగూర్ లావణ్య ధర్మేందర్ సింగ్, గొడిశెల అనూష యాకూబ్, రాంజీ నాయక్, పులి రాజు ముదిరాజ్, భీమ గాని రూప బాల నరసయ్య, మోత్కుపల్లి ప్రవీణ్, పిఏసిఎస్ డైరెక్టర్లు, బొద్దుల నగేష్ రావుల హరిబాబు, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు పిండి కూర మహేష్, ఉప సర్పంచ్ నమిల కేదారి, ఎరేని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేందర్, చల్లూరు ఉపసర్పంచ్ బొంత సుధాకర్, కాల్వపల్లి ఉపసర్పంచి కళ్లెం పాండు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రంగా నరేష్ గౌడ్, బాల్ద శ్రీకాంత్ మసిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బేగంపేట గ్రామానికి చెందిన పిఏసిఎస్ డైరెక్టర్ చిగుళ్ల చంద్రపాల్ ఇటీవల మృతి చెందగా కుటుంబాన్ని బీర్ల ఐలయ్య పరామర్శించారు.

# భూముల రీసర్వేతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**-నల్లగొండ ఆర్డీవో యానాల అశోక్‌రెడ్డి**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



భూముల రీసర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు భవిష్యత్‌లో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా చూడవచ్చని నల్లగొండ ఆర్డీవో యానాల అశోక్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో భూముల రీసర్వేకు సంబంధించి గ్రామ సర్పంచ్ రూపని సోనియా లింగస్వామి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిట్యాల మండలంలో పిట్టంపల్లి, పేరేపల్లి గ్రామాలకు సంబంధించి రీసర్వే గెజిట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు తెలిపారు. రీసర్వేలో భాగంగా పేరేపల్లి గ్రామంలోని 318 సర్వే నంబర్లలో ఉన్న భూములను సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు. తొలుత గ్రామ సరిహద్దులు, గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, కుంటలు, శిఖం భూములు, రోడ్లను సర్వే చేసి అనంతరం పట్టా భూముల సర్వే నిర్వహిస్తామని వివరించారు. రీసర్వే సమయంలో రైతులందరూ తమ భూముల వద్దకు హాజరై, తమ స్వాధీనంలో ఉన్న భూముల హద్దులను అధికారులకు చూపించాలని కోరారు. భూముల హద్దులు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి రైతు భూమికి భూధార్ (ఎల్‌పీఎం) నంబర్ కేటాయించనున్నట్లు చెప్పారు. భూముల రీసర్వే ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గ్రామంలోని రైతులు, ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ భూములకు సంబంధించిన వివరాలు, హద్దుల విషయంలో రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎం. విజయ్‌కుమార్, ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, సర్వేయర్ రజనీకాంత్, జీపీఓ యాదయ్య, గ్రామ పాలకవర్గ సభ్యులు, నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి నిబద్ధతతోనే సమాజంలో గౌరవం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



వృత్తి నిబద్ధత, అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా, సుమారు 30 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న గంపల రవీందర్‌రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు బాణాల శీనయ్యాచారి అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రవీందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందించి మాట్లాడారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మూడు దశాబ్దాల పాటు సేవలందించడం అభినందనీయమని, విద్యార్థుల అభ్యున్నతితో పాటు పాఠశాల అభివృద్ధికి రవీందర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శీనయ్య చారి మాట్లాడుతూ గంపల రవీందర్‌రెడ్డి క్రమశిక్షణ, వృత్తి నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఫిజికల్ సైన్స్ బోధనలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. నల్గొండ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, రాష్ట్ర ఆడిట్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, చిట్యాల మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు కంచరగుంట్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలకరాజు ఆంజనేయులు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఉపాధ్యాయ సేవలో రవీందర్‌రెడ్డి విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, పాఠశాల పట్ల చూపిన అంకితభావాన్ని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని వక్తలు ఆకాంక్షించారు. అనంతరం గంపల రవీందర్‌రెడ్డిని పలువురు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ నాయకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

**- రూ.35 వేలతో స్వీట్ అండ్ మిక్చర్ బండి ఏర్పాటు**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



కష్టకాలంలో మిత్రుడికి అండగా నిలిచి, స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన 2002-2003 పదో తరగతి మిత్రబృందం ముందుకొచ్చింది. తమ చిన్ననాటి మిత్రుడు ఆగ్రామానికి చెందిన బత్తుల శ్రీకాంత్‌కు జీవనోపాధి కల్పించేందుకు సుమారు రూ.35 వేల ఆర్థిక సహకారంతో స్వీట్ అండ్ మిక్చర్ బండి వ్యాపారాన్ని ప్రారంభించి స్నేహానికి చక్కటి నిదర్శనంగా నిలిచారు. చదువుకునే రోజుల్లో కలిసి మెలిసి తిరిగిన మిత్రులు.. కాలం గడిచినా తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ మిత్రుడి కష్టకాలంలో అండగా నిలిచారు. శ్రీకాంత్ స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన సహకారం అందించారు. మిత్రుడికి చేయూతనిచ్చి, అతనికి ఒక ఉపాధి మార్గాన్ని చూపడం ఎంతో సంతోషంగా ఉందని మిత్రులు తెలిపారు. తమ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ బండి కేవలం వ్యాపారానికి మాత్రమే పరిమితం కాదని, మిత్రుడి జీవితంలో కొత్త ఆరంభానికి బాటలు వేస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న మిత్రుడికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. బత్తుల శ్రీకాంత్ ప్రారంభించిన స్వీట్ అండ్ మిక్చర్ వ్యాపారం దినదినాభివృద్ధి చెంది,ఆయన ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నీలకంఠం లింగస్వామి,సాగర్ల నాగరాజు,గుండెపురి లింగస్వామి,చేకూరి గణేష్, గుత్తా కుశల్ కుమార్‌రెడ్డి, ఎడ్ల రాములు, ఏర్పుల పరమేష్, గుండెపురి శేఖర్, గుండెపురి కృష్ణతో పాటు పలువురు మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యోగ, ధ్యానంతో విద్యార్థుల్లో ఏకాగ్రత.. ఆత్మవిశ్వాసం పెంపు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**




ప్రతిరోజూ యోగ, ధ్యానం చేయడం ద్వారా విద్యార్థుల్లో అచంచలమైన ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థులకు హ్యాపీనెస్ కోర్సులో భాగంగా మంగళవారం నిర్వహించిన యోగ, ధ్యాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో శారీరక, మానసిక శక్తి సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంచేలా ప్రత్యేక సాధనలు చేయిస్తున్నట్లు తెలిపారు. యోగ, ధ్యానం,పద్మ సాధనలు,త్రీ స్టేజ్ ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, తదితర సాధనలను విద్యార్థులతో చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అన్నారు. ప్రతి విద్యార్థి తమ నిత్యజీవితంలో యోగ, ధ్యానాన్ని ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ సూచించిన సుదర్శన్ క్రియ ద్వారా మనిషిలోని అంతర్గత శక్తిని గుర్తించి మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. ప్రతిరోజూ కనీసం పది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మనశ్శాంతి, సానుకూల శక్తి, మానసిక ప్రశాంతత లభిస్తాయని పేర్కొన్నారు. శాంతియుత సమాజం, వసుధైవ కుటుంబం కోసం ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ధర్మపురి తార, ట్యూటర్ బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**హుజూర్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కరక్కాయలగూడెం గ్రామ సర్పంచ్ మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం హుజూర్‌నగర్ లోని మంత్రి కార్యాలయంలో మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన బుడిగేం శ్రీనివాసరావు రూ.60వేలు, పబ్బతి జ్యోతి రూ.60వేలు, నరేడ్ల కమలమ్మ రూ.33500,పిల్లుట్ల వీరయ్య రూ. 27 వేలు, పార్థనబోయన గోవర్ధన్ రూ.17 వేలు మంజూరైన రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయన్నారు.ఆస్పత్రిలలో చికిత్స కోసం ఎంతో ఖర్చులు పెట్టుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్‌ప్రెసిడెంట్ అరుణ సత్యనారాయణ,ఉపసర్పంచ్ చింతకుంట్ల సైదయ్య,చింతకుంట్ల వీరబాబు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

**- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వనిపాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గంపల రవీందర్‌రెడ్డి, ఉరుమడ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సోమగాని సైదులు, తాళ్లవెల్లంల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా



పనిచేస్తున్న మెరుగు శ్రీనివాసులు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వారిని శాలువాలతో సన్మానించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో, వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో పాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలుకరాజు ఆంజనేయులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం

చిలుకూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



చిల్కూరు మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మంగళవారం బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం బిఆర్ఎస్ చిలుకూరు మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామ చారి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను భవిష్యత్తు కార్యాచరణ గురించి సమగ్రంగా చర్చించారు, ఎమ్మెల్సీ ఎన్నికలలో మండలంలో అత్యధికంగా బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థికి శాతం ఓట్లు వచ్చేలా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అలస కాని జనార్ధన్, బేతవోలు శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బట్టు శివాజీ నాయక్, మాధవ గూడెం సర్పంచ్ వీరబాబు, నాయకులు బెల్లంకొండ నాగయ్య, నిగిడాల వీరయ్య, కిరణ్, కోఆప్షన్ సభ్యులు జానీ మియా, లింగరాజు, అంబాల వెంకటిఎస్. కె పాషా, బాలాజీ, వెంకటయ్య, శ్రీనివాస్, పిల్లుట్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఏడుగురికి మంగళవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారు దరఖాస్తులు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం మంజూరు చేశారు. అందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణాలు మరింత అభివృద్ధి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 29ప్రభాతవార్త:

అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణాలు మరింత అభివృద్ధి చెందడం చెందడానికి దోహదపడతాయని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14 వ వార్డు రాజేంద్రనగర్ లో రూ. 15 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ వ్యాప్తంగా అభివృద్ధి చేయనున్న అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజి నిర్మాణాలకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి మంగళవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అగ్రస్థానంలో నిలిపేందుకు ముమ్మర ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ ఈదుదుల మస్తాన్ బాబు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

రాజాపేట సెప్టెంబర్ 29ప్రభాతవాం

ాం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం దగ్ధం చేశారు. హిందూ దేవుళ్లను హిందువులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానపరిచారని ఆరోపిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

## పేదలకు అన్నదానం అభినందనీయం..

.. కోదాడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



:పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ లో పితృ మహాలయ పక్షాల సందర్భంగా ఏర్పాటు చేసిన 15 రోజుల పాటు అన్నదాన కార్యక్రమానికి రెండో రోజు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దాతగా ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు ఆర్థిక సహకారంతో పైడిమర్రి చంద్రయ్యా,సుబ్బమ్మ, జానకి, పాల్వాయి అజయ్, ఉప్పల రమణ ల జ్ఞాపకార్థం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజుల పాటు పితృ పక్షాల సందర్భంగా సేవా దృక్పథంతో ఆర్యవైశ్య సంఘం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తిబాబు, అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి పందిరి సత్యనారాయణ, కోశాధికారి గాదంశెట్టి శ్రీనివాసరావు,గరినే ఉమా, శ్రీధర్, చల్లా ప్రకాష్, ఇరుకుల్లా చెన్నకేశవరావు, ఒరుగంటి కిట్టు, కొత్తూరు శ్రీను, శంకర్, సాయి, చీదెళ్ల హనుమంతరావు, వెంపటి ప్రసాద్, పైడిమర్రి రామారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమాకు నిర్ణయించిన ప్రభుత్వం

నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:

వచ్చే యాసంగి సీజన్ నుండి పంటల బీమా సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనలతో రైతులకు ప్రయోజనం కలిగించేందుకు గాను పంటల బీమా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రాష్ట్రంలో ప్రస్తుతము పంటల బీమా పథకం అమలు కావడం లేదు. 201516 నుంచి 201819 వరకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. అధిక ఆర్థిక భారము తో పాటు పలు సమస్యల కారణంగా 201920 లో ఈ పథకము అమలు నుంచి రాష్ట్ర ప్రభుత్వము పక్కకు తప్పుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారులతో చర్చించి ప్రతిపాదనలు తయారు చేయించారు. ఎల్ నినో ను ఎదుర్కొనేందుకు రైతులకు పంటల బీమా పథకం తోడ్పడుతుంది. వానాకాల సీజన్ ముగియ వస్తున్నందున యాసంగి నుంచి పంటల బీమా పథకాన్ని అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

## జిల్లాస్థాయికి ఎంపికైన గురుకుల బాలికలు

నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలు మంగళవారం కోదాడలో నిర్వహించారు. అండర్ 14 విభాగం కోకోలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు బాలికలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. సిహెచ్. వర్షిని, డి. దుర్గ భవాని, కె. బ్లెస్సి, కె. దీక్ష జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ 17 విభాగం కోకోలో ఎం. వాసవి, డి. మేఘన, ఎం. కీర్తన, ఏ. రిషిత జిల్లా స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కోదాడ మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, క్రీడల నిర్వహకులు, ఫిజికల్ డైరెక్టర్లు అభినందించారు. మెడల్స్ అందజేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు. జిల్లా స్థాయికి ఎంపికైన బాలికలను నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడల్లో రాణించాలని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. నిరంతర సాధనతో క్రీడల్లో రాణించవచ్చని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపిక కావడానికి కృషిచేసిన ఫిజికల్ డైరెక్టర్ సుశీలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

కోదాడ వార్త

## పోషణ మాసం వేడుకలు

నడిగూడెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



నడిగూడెం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 నందు పోషణ మాసం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత అమ్మమ్మలకు, నాయనమ్మలకు, తాతయ్యలకు గౌరవముగా పిల్లలు వారి పాదాలను కడిగి,పువ్వులతో పూలాభిషేకం చేసి పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసారు.ఈ సందర్భంగా పెద్దలు తమకు పాదాభివందనం చేసిన చిన్నారులకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండలమ్మ,కవిత, సవిత స్వర్ణ కుమారి, శకుంతల, పెద్దలు చిన్నారులు పాల్గొన్నారు.

## దూరవిద్య తో ఉన్నత విద్య ఉపాధి అవకాశాలు



...కోదాడ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా యూజీ, పిజి కోర్సు లు చదివి ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తున్నా యని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర డాక్టర్ బి ధర్మా నాయక్ అన్నారు. మంగళ వారం స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాలలో కౌన్సిలర్లతో నిర్వ హించిన సమావే శంలో ఆయన మాట్లాడు తూ విద్య లో వస్తున్న సాంకేతిక మార్పును అన్వ యించుకుంటూ అంబే ద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అనేక కొత్త కోర్సులను విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకు వచ్చిందన్నారు. ఆన్లైన్ లెర్నింగ్ విద్యా విధానం ద్వారా ప్రపంచంలో ఎక్కడ నుంచై నా తెలుగు ఇంగ్లీష్ మీడి యంలలో అన్ని సబ్జెక్టుల పీజీ, ఎంబీఏ వంటి కోర్సు లు చేసే అవకాశం ఇక్కడ మాత్రమే ఉందన్నారు. యూనివర్సిటీ టిసిఎస్, ఐకాన్ శ్రీ రామానంద తీర్థ, రాశి, విహాబ్ వంటి సంస్థ లతో ఒప్పందాలు కుదు ర్చుకొని యూనివర్సిటీలో దూరవిద్య ద్వారా చదువు కున్న విద్యార్థులకు ఉపా ధి అవకాశాలు సైతం కల్పించడం జరుగుతుంద న్నారు. 2026 విద్యా సంవత్సరంలో యు జి పీజీలో చేరేందుకు అడ్మి షన్ల ప్రక్రియ ఈనెల 30 వరకు ఉందని అర్హులై న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసా రాణి మేడం, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ చందా అప్పా రావు, కోఆర్డి నేటర్ జి సైదులు, అధ్యాపకులు డాక్టర్ బి సైదిరెడ్డి, నిర్మల కుమారి, శ్రీలత, పల్లపాటి సైదులు, యాదమ్మ, జాక్టో సురేష్ నాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై ఐక్య పోరాటాలు చేద్దాం

త్రిపురారం,సెప్టెంబర్ 29. ప్రభాతవార్త:

దేశానికి పట్టేడన్నం పెడుతు దేశ ఆర్థికా భివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రైతులు ఎదుర్కొంటున్న పలుసమస్యల పరిష్కారం కొరకు ఐక్య పోరాటాలు చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సీతారాములు, పోలే బోయిన వరలక్ష్మి లు అన్నారు.నవంబర్ 15,16,17,18 తేదీలలో నల్గొండలో నిర్వహించనున్న రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న పంటల గిట్టుబాటు ధర, వ్యవసాయ పెట్టుబడుల పెరుగుదల, సాగునీరు, విద్యుత్, ఎరువులు, విత్తనాల సమస్య తదితర సమస్యల పరిష్కారం కొరకు జాతీయస్థాయిలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించేందుకు నిర్వహిస్తున్న రైతు సంఘం జాతీయ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని వాటిని విజయవంతం చేసేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రజలు తమ వంతుగా విరాళాలు అందజేసి మహా సభలను జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దైద శ్రీను, రైతు సంఘం మండల కార్యదర్శి కొప్పు వెంకన్న,మండల కన్వీనర్ నల్లగొండ నర్సి రెడ్డి తదితరులున్నారు.



# ఎరువుల విక్రయాల్లో డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

జిల్లా వ్యవసాయ అధికారి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



డీలర్లు ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం హాలియా లోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల డీలర్ల వద్ద ఉన్న స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లు,ఎరువుల లైసెన్సులు, ఫారాలు తదితర రికార్డులను పరిశీలించారు.అదేవిధంగా ఎరువుల గోదాములను కూడా తనిఖీ చేసి, అనధికారికంగా నిల్వచేసిన ఎరువులు లేదా లైసెన్సులో అనుమతించని ఎరువులను నిల్వచేయడం,విక్రయించడం చేయరాదని డీలర్లకు స్పష్టం చేశారు.ప్రతి ఎరువుల కంపెనీకి సంబంధించిన ఇన్వాయిస్‌లు, ఫారాలు మరియు ఇతర సంబంధిత రికార్డులను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ఎరువుల విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎరువుల నిల్వలు, విక్రయాలు మరియు రికార్డుల నిర్వహణలో నిబంధనలను ఉల్లంఘించినట్లయితే,సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట హాలియా సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత,మండల వ్యవసాయ అధికారి వెంకన్న ఉన్నారు.

## ఆరోగ్యకర సమాజం కొరకు కృషి చేద్దాం

త్రిపురారం, సెప్టెంబర్ 29. ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ఆహారంలో వైవిధ్యత పాటించి పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకర సమాజం కొరకు కృషి చేద్దామని ఐసిడిఎస్ పర్యవేక్షకులు రమావత్ విజయలక్ష్మి అన్నారు. 9వ పోషణ్ మాసోత్సవంలో భాగంగా దామర చర్ల సిడిపిఒ శాంతి కుమారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కంపాలపల్లి అంగన్ వా డీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ పనస స్వప్న సమక్షంలో నిర్వహించిన పోషణ్ మహా కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ సమగ్రశిశు అభివృద్ధిపథకం కింద నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు తగినంత ప్రోటీన్లు గల ఆహారంతో పాటు పండ్లు,ఆకుకూరలు,పాలు,గుడ్లు, చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల పిల్లల శారీరక మానసిక ఎదుగుదలతో పాటు రక్తహీనత తగ్గి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఆరేళ్ల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో పంపించి ఒత్తిడిలేని ఆటపాటలతో అందిస్తున్నందున వెయ్యి రోజుల కార్యక్రమాన్ని నిర్వహించి వాటి ప్రాధాన్యత పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వల్లపుల పుష్పకుమారి, ఆశా కార్యకర్త సత్యవతి తదితరులున్నారు.



## జడ్.పి.హెచ్.ఎస్ లో పోషణ మాసం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:

హాలియా మండలం చింతగూడెం జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో మంగళవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారము తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి శ్రీ.సరిత అధ్యక్షత వహించి పిల్లలు తీసుకోవాల్సి న ఆహారం గురించి తెలియజేశారు. మూడు పూటలు అన్నానికి బదులుగా చిరు ధాన్యాలు తీసుకోవాలని, దీని వలన గుండె కు సంబంధించిన జబ్బులు రాకుండా కాపాడుకో గలమని, చెక్కర, ఉప్పు పూర్తిగా తగ్గించుకోవాలని, మైదా పిండి అస్సలు వాడకూడదని, బయటి చిరుతిళ్ళు పూర్తిగా మానివేయాలని, వాడిన నూనె నే మళ్ళీ మళ్ళీ వాడుతారు కాబట్టి దానివల్ల రోగాలు వచ్చే ఆస్కారం ఉందని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామచందర్ నాయక్, పాషా, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,పిల్లలు పాల్గొన్నారు.



## శాసన నిర్మాణంలో విద్యావంతులదే కీలక పాత్ర

పట్టభద్రుల గళం ప్రజాస్వామ్యానికి బలం :బాబురామ్ నాయక్

కొండమల్లేపల్లి,సెప్టెంబర్29,ప్రభాతవార్త:



డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరూ ఫారం-18తో ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలని,రైట్‌టుఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, పోటీ చేసిన శాసనసభ్యుల అభ్యర్థి కే.బాబురామ్ నాయక్ పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరచైతన్యం,విద్యావంతుల క్రియాశీలక భాగస్వామ్యం ఎంతో కీలకమని, తెలంగాణ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్లనమోదు ప్రక్రియను అర్హులైన పట్టభద్రులందరూ బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో ప్రజాసమస్యలపై,విద్య,ఉపాధి,నిరుద్యోగ సమస్యలపై గళమెత్తే సమర్థవంతమైన ప్రతినిధులను ఎన్నుకునే విశేషమైన రాజ్యాంగ హక్కు పట్టభద్రులకు మాత్రమే కల్పించబడిందని గుర్తుచేశారు.ఈ విశిష్ట అవకాశాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఉపయోగించుకుని ఓటరుగా నమోదు కావాలని కోరారు.2026 సెప్టెంబర్ 28 నుంచి ప్రారంభమైన ఈ ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. గతంలో పట్టభద్రుల ఓటు ఉన్నవారు కూడా ప్రస్తుతం తప్పనిసరిగా తిరిగి నమోదు చేసుకో వాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన వారు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆన్‌లైన్ సదుపాయం లేని వారు సంబంధిత తహశీల్దా ర్ లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల లో ఫారం-18 పూర్తి చేసి నేరుగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తుతోపాటు గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన డిగ్రీ పట్టా పత్రం లేదా తాత్కాలిక ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు లేదా నివాస ధ్రువీకరణ పత్రం,తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జతచేయాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లోని పట్టభద్రులు,నిరుద్యోగ యువత,ఉద్యోగులు నిర్ణీత గడువు ముగిసేవరకు వేచి చూడకుండా వెంటనే తమ దరఖాస్తులను పూర్తి చేసుకోవాలని, సమాజ మార్పులో విద్యావంతులు ముందంజలో ఉంటూ అర్హులైన ఓటర్లుగా నమోదు చేయించేందుకు సహకరించాలని కే.బాబురామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

నాగార్జునసాగర్ వార్త

## సాగర్ డ్యాంను సందర్శించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు

నాగార్జునసాగర్, ప్రభాతవార్త ,సెప్టెంబర్ 29:



నాగార్జునసాగర్ డ్యాం ను క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం సందర్శించారు.అనంతరం డ్యామ్ పై జరుగుతున్న పనులను మరియు క్రస్ట్ గేట్లను, గ్యాలరిని సందర్శించి మరమ్మత్తులకు గురైన వాటి గురించి ఎన్ఎస్పి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకు ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులను పరిశీలించడం జరిగింది.ఈకార్యక్రమం లో క్వాలిటి కంట్రోల్ సి.ఈ, ఎస్.ఈ మరియు ఎన్ఎస్పి సిఈ, ఎస్.ఈ, సిబ్బంది ఉన్నారు.

## జనాభా దామాషా ప్రకారం మా వాటా మాకు రావాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:



జనాభా దామాషా ప్రకారం మాదిగల వాటా దక్కాల్సిందేనని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా 11 శాతం కలిగిన మాదిగలకు రాజకీయంగా జరగబోయే కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గ విస్తరణలో మాదిగ వర్గానికి మంత్రి పదవి ఇచ్చి డిప్యూటీ సీఎం పదవితో పాటు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు. అలాగే నామినేటెడ్ పదవులలో కార్పోరేషన్ పదవులు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు వెంటనే బడ్జెట్ ప్రకటించాలని , ఎస్సీ ఎస్టీ కాంట్రాక్టర్లకు రిజర్వేషన్ విధానం అమలు చేయాలని, అలాగే చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తప్పవని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ నాయకులు ఆదిమళ్ళ సత్య నారాయణ ,విద్యార్థి నాయకులు సిద్ధు,అక్షిత్,నితిన్,తులసి రామ్,హేమంత్, సాయి చరణ్ , సందీప్,సాయివరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కెట్‌పల్లి , సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన నడిగోటి పార్వతమ్మ ఈనెల 20న ఆకస్మికంగా మృతి చెందారు.ఆమె కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు.మాజీ మండలపార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య రూ.5,000,గ్రామసర్పంచ్ జక్కలి పరమేష్ (జేపీ) రూ.5,000, గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి వెంకటేష్ రూ.10,000,సిలివేరు లింగస్వామి రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు పార్వతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,తమవంతు సహాయంగా ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో గ్రామపెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు అడుగుతావా...! నీ డొక్కలో పొడుస్తా...!

- యథా రాజా తథా ప్రజా నాటి నానుడి...!
- లెక్కలు అడుగుతావా నీ డొక్కలో పొడుస్తా...!!
- అనుచందంబుగా మారింది నేటి రాజకీయ వ్యవహారం

**మర్రిగూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**

తెలంగాణ యాస భాషను అసభ్య పదజాలంగా మార్చుకొని దూషించుకోవడంలో రాష్ట్ర ప్రజా ప్రతినిధుల నుండి గ్రామ పంచాయితీ ప్రతినిధుల వరకు విస్తరించింది అనడంలో సందేహం లేదు. మర్రిగూడ మండలంలో ఇటీవల గ్రామ పంచాయతీలలో లెక్కలు, పాత బాకీలను బయట పెట్టడంలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లతో సర్పంచులు గోప్యంగా ఉంచకుండా గొడవలను తారాస్థాయికి దిగదార్చుకోవడంలో పరిపాటిగా మారింది. గత నెలలో రాజపేట తండా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌కు, వార్డు సభ్యుల మధ్య చిలికి చిలికి గాలివానగా చేరి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదైన సంఘటనలు పాఠకులకు విదితయే. ఈ సంఘటన మరువక ముందే కొండూరు గ్రామపంచాయతీలో 13 లక్షల, 45 వేల 553 రూపాయల ప్రభుత్వ నిధులను లెక్క చూపాల్సిందిగా నాలుగో వార్డ్ సభ్యులు అంకం నవీను సర్పంచులు కోరారు. దీంతో ఆగ్రహించిన సర్పంచ్ అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ వాటర్ బాటిల్‌తో డొక్కలో



పొడువ పోయాడు. ఈ విషయంలో గ్రామ సర్పంచ్ అసహనంపై కొండూరు గ్రామస్తులు తీవ్రఆగ్రహం చెంది సర్పంచ్‌కు ఎదురు తిరిగినట్లు సమాచారం. ఏది ఏమైనా గ్రామపంచాయతీలలో అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల అలసత్వం గ్రామఅభివృద్ధికి తిలోదకాలు వదిలినట్లేనని మండల ప్రజలు నిరాశాభావం వ్యక్తంచేస్తున్నారు. తక్షణం ఇలాంటి గ్రామపంచాయతీలపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సరంపేటలో నూతన సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మర్రిగూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



మండలంలోని సరంపేట గ్రామంలో 2.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్‌ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంబంధిత ట్రాన్స్కో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**మర్రిగూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాలసర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి

**నాంపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

వీర తెలంగాణ పోరాట పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరగనున్న అఖిల భారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో రైతులు, వ్యాపారస్తులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు సంఘం జాతీయ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధర, నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాంపల్లి ప్రాంతంలోని లక్ష్మీనాపురం రిజర్వాయర్‌ను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించాలని నాగార్జున డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్



సంస్కరణ బిల్లు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు నిర్వహించిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కామిశెట్టి యాదయ్య, కామిశెట్టి శ్రీకాంత్, కోటిరెడ్డి, మోహన్ రెడ్డి, చలమల అశోక్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో అండర్ పాస్ సాధన కమిటీ ఏర్పాటు

**కట్టంగూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఎన్హెచ్ఏఐ ఉన్నతాధికారి సీజీఎంని కలిసి అండర్ పాస్ నిర్మాణం కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ నిర్మాణ సాధనకై నిరంతరం కృషి చేసేందుకు, ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక వేదిక అవసరమని భావించి, ఐక్యంగా ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ గా కోమటి నర్సింహ, కో కన్వీనర్లుగా బొద్దుపల్లి అంజిబాబు, బత్తిని నాగరాజు గౌడ్, కమిటీ సభ్యులుగా చెరుకు నాగరాజు, శ్రీరామ సంధ్యా వీరేశం, సుంకరబోయిన మహేష్, ఒరుగంటి హరిబాబు, మూడుదుడ్ల రమేష్ లను ఎన్నుకున్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలో వాహనదారుల, ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్ నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ కమిటీ ఆధ్వర్యంలో కృషి చేస్తామని సభ్యులు స్పష్టం చేశారు.

# మునుగోడు వార్త

## ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ అందజేత

**చండూరు రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండలంలో గల బోడంగిపర్తి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఎంజిఎం పాఠశాలలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రామ్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో వెనుకబడిన విద్యార్థులకోసం ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను జాయింట్ కలెక్టర్ ప్రేమ్ కరణ్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వందనపు శ్రీదేవి, ఎంపీడీవో యాదగిరి, మంచికంటి ట్రస్ట్ చైర్మన్ వెంకటరమణ, మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**మర్రిగూడ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



శివన్నగూడ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పిట్టల కృష్ణయ్య కుమారుడు పిట్టల రమేష్ ముదిరాజ్ కుటుంబాన్ని మంగళవారం సర్పంచ్ రాపోలు యాదగిరి పరామర్శించి 20,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు ముడిగ నర్సింహాయాదవ్ ఎక్స్ జెడ్పీటిసి మేతరి యాదయ్య, మొర నర్సింహ, లపంగి నరసింహ, వరకుప్పల పెద్ద ఎల్లయ్య, జిల్లాగోని నరసింహ, బొమ్మగోని మహేష్, వాయిల్లా సోమయ్య, ఇరగదిండ్ల సత్తయ్య, జంగిలి సత్తయ్య, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**చండూరు రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



చండూరు మండలం జోగుగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, జోగుగూడెం గ్రామ సర్పంచ్ ఆలేటి యాదయ్య, ఉప సర్పంచ్ ఉపేందర్, వార్డు సభ్యులు ఆలేటి నరసింహ, బేరే చక్రి, ఆలేటి బుచ్చమ్మ, బచ్చనబోయిన పూజ, ఉంగరాల రాములమ్మ, ఆస్కాని శీను, ఉంగరాల దశరథ, పంచాయతీ కార్యదర్శి పోలే రాజు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసిఫ్‌నగర్ కాలువలో గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**నార్కెట్ పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



ఆసిఫ్‌నగర్ కాలువలో పూడికతీతతో పాటు గుర్రపుడెక్క, నాచు, తూటి ఆకులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ డీఆర్‌డీఓను ఆదేశించారు. మంగళవారం నల్గొండజిల్లా నార్కెట్‌పల్లి మండలం అక్కినేపల్లి నుంచి చిప్పలపల్లి వరకు ఉన్న ఆసిఫ్‌నగర్ కాలువను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాలువలో పూడిక, గుర్రపుడెక్క, నాచు, తూటి ఆకులు పేరుకుపోవడంతో నీరు దిగువకు సక్రమంగా ప్రవహించక ఆయకట్టుకు నీరందడం లేదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీంతో ఆయన మోటార్‌సైకిల్‌పై సుమారు 4.5 కిలోమీటర్ల మేర కాలువను పరిశీలించారు. అనంతరం డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డితో మాట్లాడుతూ, అవసరమైన ప్రాంతాల్లో వి.బి.జి. రాంజీ పథకం కింద గుర్రపుడెక్క, నాచు, పూడికను తొలగించే పనులు చేపట్టాలని సూచించారు. పనులకు సంబంధించిన అంచనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, పనులు చేపట్టే అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయాలని ఆదేశించారు. అలాగే కాలువలో పూడికతీత, గుర్రపుడెక్క, నాచు, తూటి ఆకుల తొలగింపునకు వీలుగా మార్చి, ఏప్రిల్ నెలల్లోనే కాలువకు నీటిని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చిప్పలపల్లి గ్రామ పంచాయతీ సందర్శనఅనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా ఏర్పడిన చిప్పలపల్లి గ్రామపంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజిరెడ్డితో మాట్లాడి, మహిళా సంఘ భవనంతో పాటు గ్రామపంచాయతీ భవనాన్ని సక్రమంగా వినియోగిస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ సునీత, ఏఈ శరత్‌చంద్ర, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, అక్కినపల్లి సర్పంచ్ రాజు, ఆర్ఐ సైదులు, ఉపసర్పంచ్ లక్ష్మమ్మ, చిప్పలపల్లి సర్పంచ్ అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## దక్షిణభారత చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి

**నార్కెట్ పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



దక్షిణ భారతదేశ చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా 45వ సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్సు నిర్వహించాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 13 నుండి 15 వరకు నిర్వహించనున్న 45వ సౌత్ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెషన్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో రూపొందించిన సర్క్యులర్‌ను ఉపకులపతి, కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఎం జి యు వి సి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ.. హిస్టరీ కాంగ్రెస్ ద్వారా దక్షిణ భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని అన్నారు. ఈ సమ్మేళనం ద్వారా అనేక విలువైన చారిత్రక అంశాలను వెలుగులోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి చరిత్రకారులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, ప్రిన్సిపాల్ డా. అరుణప్రియ, డా. శ్రీదేవి, డా. హరీష్ కుమార్, ఆచార్య వసంత, ఆచార్య రఘు రామారావు, డా. వై. ప్రశాంతి, ఆచార్య అలువాల రవి, ఆచార్య శ్రీనివాస్, చరిత్ర విభాగ అధ్యాపకులు ఆచార్య విజయబాబు, డా. పనస రామకృష్ణ, డా. షరీఫ్, డా. శ్రీనివాస్, వివేక్, డా. జక్కా సురేష్ రెడ్డి, డా. హైమావతి, డా. శివరాం, డా. సబినా హెరాల్డ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



జిల్లా కేంద్రంలో నవంబర్‌లో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం చిట్యాలలో రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ నవంబర్ 15న మహాసభల ప్రారంభం సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల లింగస్వామి, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, శీలా రాజయ్య, ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, బూరుగు కృష్ణవేణి, రుద్రారపు పార్వతమ్మ, జిట్ట స్వామి, రూపని ఇద్దయ్య, గోపాల్‌రెడ్డి, అరూరి సైదులు, మామిడి గణేష్, ముత్తయ్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

**మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్**

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్నబియ్యం తదితర సంక్షేమ ప్రయోజనాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్మార్ట్ రేషన్ కార్డులతో సేవలు మరింత పారదర్శకంగా, సులభంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ గాలి యాదమ్మ లింగయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు, కల్వర్టు పనుల పరిశీలన

**నార్కెట్‌పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు నార్కెట్‌పల్లి పరిధిలో కొనసాగుతున్న రోడ్డు, కల్వర్టు, ఇతర అభివృద్ధి పనులను సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నార్కెట్‌పల్లి పరిధిలోని హైస్కూల్ వెనుక ఉన్న ట్యాంకుల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా సర్పంచ్ భరత్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్‌అండ్‌బీ డీఈ, ఏఈ, ఇరిగేషన్ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి రవి కుమార్ తదితరులతో కలిసి కల్వర్టులు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల స్థితిగతులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, పంచాయతీ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## పోషకాహారంతో రక్తహీనత నివారణ

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు, మొలకెత్తిన గింజలు, పల్లీలు తదితరాలను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా కిశోరబాలికలు రక్తహీనతకు గురికాకుండా పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. మిషన్ వాత్సల్య ద్వారా 18 ఏళ్లలోపు బాలలకు రక్షణ కల్పిస్తున్నట్లు, సమస్యలు ఎదురైతే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించ వద్దని, బాల్య వివాహాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశపాక లతారాజేష్, గాలి యాదమ్మ లింగయ్య, కోఆప్షన్ సభ్యులు షహీదా ఇబ్రహీం, బెల్లి సత్తయ్య, జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం సుశీల, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్, బాలల హక్కుల పరిరక్షణ ప్రతినిధి రాము, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి

**చిట్యాల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చిట్యాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గంజి సుధాకర్ అన్నారు. మంగళ వారం సంఘం మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాసులు, డైరెక్టర్లు మిరియాల ప్రకాష్, వడ్డేపల్లి రాములు, మిరియాల నరేందర్, గంజి దేవకమ్మ, సభ్యులు గంజి కనకయ్య, తడక మురళీధర్, గుజ్జరి యాదగిరి, చెరుపల్లి గోవర్ధన్, నేరడ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలి

**బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు తెలంగాణ యుద్ధవీరుడు, బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెట్టాలని బీఆర్‌ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. సామాన్య ప్రజల కోసం పోరాడినపాపన్నగౌడ్‌కు తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గోల్కొండ కోటను ఏలినతొలి చక్రవర్తిగా పాపన్నగౌడ్ చరిత్రలో ప్రత్యేకగుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన పేరు వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు పెట్టడం ద్వారా తెలంగాణ యుద్ధవీరుడి చరిత్రను భావితరాలకు పరిచయం చేసినట్లవుతుందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పోరాట చరిత్రను గుర్తించి, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు ఆయన పేరు పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఇంటలిజెన్స్ ఉపయోగపడుతుంది

**విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్**
**సి. పార్థసారథి**

నల్గొండ, ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :





నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలోఎంఈఓ లు,స్కూల్ అసిస్టెంట్లు,ఎమ్మార్పీలు,కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లకు ఉద్దేశించి "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెరుగైన బోధన" పై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కాలానుగుణంగా సాంకేతికత పెరుగుతూ వస్తున్నదని, అదే సమయంలో బోధించే విధానంలో కూడా మార్పులు వస్తున్నాయని,ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయుల పాత్ర పై ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ చాలా శక్తి వంతమైన ఆయుధమని, దీన్ని ఎంత బాగా సద్వినియోగం చేసుకుంటే అంత ఫలితం ఉంటుందని, ఇది ఒక రకంగా చెప్పాలంటే మంచి సహాయకుడిగా పనిచేస్తుందని, వృత్తిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ని ఎలా వాడుకోవాలో ఆలోచించాల్సి ఉంది . ప్రస్తుతం ప్రతి రంగంలో, ప్రతి ఒక్కరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఆధారపడుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యార్థులకు మంచి విద్యను అందించడంతో పాటు, పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని, నివేదికలను వేగంగా రూపొందించే అవకాశం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి పసివాడు మనసు తెలుసుకోవడం చాలా కష్టమని, కానీ ఉపాధ్యాయుడు పిల్లల మనసును బాగా అర్థం చేసుకుంటారని,ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల మేధస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోడైతే ఇంకామంచి బోధనను అందించవచ్చన్నారు. సమాజాన్ని మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన లేకపోతే ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినవారు ఎదుటి వ్యక్తులను మోసం చేసే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు లో విద్యార్థులకు నవీకరించిన జ్ఞానాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారాల్సిన అవసరం ఉందని,ప్రతిరోజు బోధనతోపాటు, పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలతో పనిభారం పెరుగుతున్నదని, ప్రత్యేకించి రిపోర్టు,ఎఫ్ఆర్ఎస్,అటెండెన్స్,మిడ్‌డేమీల్స్,ఫిజిక్స్ వాలా తదితర రిపోర్టుల తయారీకి ఏఐని ఎలా వినియోగించుకోవాలో ఉపాధ్యాయులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ పని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయవచ్చని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్‌ను వినియోగించుకొని ప్రతిరోజు కార్యక్రమాలను సులభంగా చేసుకోవచ్చో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు,ఎస్‌సిఈఆర్‌టి రిసోర్స్ పర్సన్ లక్ష్మీనాదం, తదితరులు ఉన్నారు.

# నల్లగొండ జైలు గోడల మధ్య కలకలం.. అసలు ఏం జరిగింది?

**ఖైదీ బాబురావు ఆత్మహత్యాత్నం కలకలం..!**
**పురుగుల మందు తాగినట్లు ఖైదీ ఆరోపణ..**
**జైలు శాఖ మాత్రం అనారోగ్యమంటూ వివరణ..**
**జైలర్ తిట్టడంతోనే మానసిక వేదనకు గురయ్యానని బాబురావు ఆరోపణ**
**జైలర్ అల్మారీలోంచి చెట్లకు కొట్టే మందు తీసుకున్నానంటున్న ఖైదీ**
**ఖైదీ వాంగ్మూలం.. జైలు అధికారుల వివరణ మధ్య వైరుధ్యం?**

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 28మ9, ప్రభాతవార్త:

నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలులో ఖైదీ ఆత్మహత్యాయత్నం ఘటన కలకలం రేపింది. మోత్కూరు పరిధిలో నమోదైన హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న బాబురావు అనే ఖైదీ సోమవారం అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం చర్చనీయాంశంగా మారింది. రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బాబురావు సోమవారం సాయంత్రం కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసుపత్రికి తరలించినట్లు జైలు శాఖ అధికారులు తెలిపారు. అయితే ఖైదీ పురుగుల మందు తాగినట్లు ఆరోపణలు రావడంతో ఘటనపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.తనను జైలర్ తీవ్రంగా తిట్టడంతో మానసిక వేదనకు గురయ్యానని బాబురావు మీడియాకు తెలిపినట్లు సమాచారం.జైలులో తంబాకు వచ్చిన ఘటనకు తననే బాధ్యుడిగా చూపుతూ జైలర్ మందలించారని, దీంతో తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగినట్లు అతడు ఆరోపించినట్లు తెలిసింది.అంతేకాకుండా జైలర్ అల్మారీలో ఉంచిన చెట్లకు కొట్టే మందును తీసుకుని తాగినట్లు బాబురావు తెలిపినట్లు సమాచారం.దీంతో అసలు జైలర్ అల్మారీలో ఉన్న ఆపదార్థం ఖైదీకి ఎలా అందుబాటులోకి వచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మరోవైపు బాబురావు కేవలం అనారోగ్యంతో కళ్లు తిరిగి పడిపోయాడని జైలుశాఖ ఇన్స్పెక్టర్ వివరణ ఇచ్చినట్లు తెలిసింది.అయితే ఆసుపత్రిలో అతడికి అందించిన చికిత్సపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కళ్లు



తిరిగి పడిపోయినట్లు చెబుతున్నప్పుడు కడుపు శుభ్రంచేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందనే ప్రశ్నలను విలేకరులు అధికారులను ప్రశ్నించినట్లు సమాచారం. జైలులోకి తంబాకు ఎలా వచ్చింది?ఈ ఘటనకు మూల కారణంగా చెబుతున్న తంబాకు జైలులోకి ఎలా చేరింది? దానికి బాధ్యులు ఎవరు? ఆ ఘటనలో బాబురావు పాత్ర ఏమిటి? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశం గా మారాయి.తంబాకు ఘటనకు తనను బాధ్యుడిగా చూపుతూ జైలర్ తిట్టారనే బాబురావు ఆరోపణలు నిజమా? లేక ఖైదీ చెప్పిన వివరాల్లో వాస్తవమెం? అనే అంశాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.అల్మారీలోని మందు ఖైదీ చేతికి ఎలా వచ్చింది?అత్యంత కీలకంగా మారిన మరో ప్రశ్న జైలర్ అల్మారీలో ఉంచినట్లు చెబుతున్న పురుగుల మందు ఖైదీకి ఎలా అందిందన్నదే. జైలు వంటి అత్యంత భద్రత కలిగిన ప్రదేశంలో ప్రమాదకరమైన పదార్థం ఖైదీ చేతికి చేరడం సాధ్యమేనా? నిఘా వ్యవస్థలో ఎక్కడైనా లోపం జరిగిందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఖైదీ చెబుతున్న విషయాలు, జైలు శాఖ అధికారుల వివరణ, ఆసుపత్రిలో అందిన వైద్య చికిత్సకు సంబంధించిన వివరాలు పూర్తిగా వెలుగులోకి వస్తేనే ఘటన వెనుక అసలు వాస్తవం బయటపడే అవకాశం ఉంది.ప్రస్తుతం బాబురావు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఖైదీ చేసిన ఆరోపణలపై జైలు శాఖ ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారు? ఘటనపై విచారణ చేపడతారా? అనేది వేచి చూడాలి.ఖైదీ ఆరోపణలు నిజమా.. అధికారుల వివరణ వాస్తవమా?జైలు గోడల మధ్య జరిగిన ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నల్గొండ పట్టణంలో లీగల్ మెట్రాలజీ శాఖ తనిఖీలు 13 కేసులు నమోదు

**లీగల్ మెట్రాలాజీ అధికారి శ్రీనివాసులు**

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 29, ప్రభాత వార్త:

నల్గొండ పట్టణంలోని వివిధ కూరగాయల దుకాణాలు, ఇనుము,హార్డ్‌వేర్ దుకాణాలుశానిటరీ దుకాణాలలో జిల్లా లీగల్‌మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ కె. వెంకటేశ్వర్లు ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా ఆయా వ్యాపార సంస్థల లో వినియోగిస్తున్న తూకాలు మరియు కొలతల పరికరాల ధృవీకరణ, స్టాంపింగ్ చెల్లుబాటు, తూకాలు ,కొలతల ఖచ్చితత్వం, అలాగే ప్యాకేజ్డ్ వస్తువులపై తప్పనిసరిగా ప్రకటించాల్సిన వివరాలు తదితర అంశాలను



పరిశీలించారు.తనిఖీలలో లీగల్ మెట్రోలజీ యాక్ట్ 2009 మరియు ప్యాకేజీడు కమ్మోడిటీస్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన వ్యాపార సంస్థలపై మొత్తం 13 కేసులు నమోదు చేయడం జరిగింది.సంబంధిత కేసుల్లో నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టబడతాయి.వ్యాపారులు తూకాలు,కొలతల పరికరాల ను నిర్ణీత కాలవ్యవధిలో ధృవీకరించించుకొని, చెల్లుబాటు అయ్యే స్టాంపింగ్ తో మాత్రమే వినియోగించాలని,అలాగే ప్యాకేజ్డ్ వస్తువుల విషయంలో చట్టపరంగా నిర్దేశించిన అన్ని వివరాలను తప్పనిసరిగా ప్రకటించాలని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సూచించారు.వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణకు లీగల్‌మెట్రాలజీ శాఖఆధ్వర్యంలోతనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

నల్లగొండ
వార్త



## వృద్ధ తల్లిదండ్రులకు ఇల్లు అప్పగించిన రెవిన్యూ అధికారులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



వయోభారంతో ఉన్న తల్లిదండ్రులను ఆదరించక పోగా వారి ఇంటిని ఆక్రమించిన కొడుకు నుంచి ఇంటిని విడిపించిన రెవిన్యూ అధికారులు మంగళవారం తిరిగి తల్లి దండ్రులకు స్వాధీన పర్చారు. వివరాలు



పరిశీలిస్తే.....రిటైర్ కానిస్టేబుల్ సింగం అంజయ్య, యాదమ్మ దంపతులకు ఇద్దరు సంతానం వారి విద్యాభ్యాసం పెళ్లిళ్ల చేశారు. చైతన్యనగర్ లో ఉన్న ఇంటిని కుమారుడి పేరుతో పట్టా చేయగా ఆ ఇంటికి రానివ్వడం లేదు. దింతో సీనియర్ సిటిజన్ చట్టం 2007 ప్రకారం ఆర్డీవో కి పిర్యాదు చేయగా తల్లి దండ్రులు బ్రతికున్నంతకాలం ఆ ఇంటి పై వారికే హక్కులు కల్పించస్తూ మిర్యాలగూడ ఆర్డివో రమణారెడ్డి ఉత్తర్వులిచ్చారు. ఈ మీరకు సీఐ నాగభూషణం,సీడీపీఓ వేణు, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కలిసి ఇంటిని అప్పగించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజు, రాజశేఖరరెడ్డి, సాజిద్, సాంబయ, నాగిరెడ్డి,నవీన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాల నమోదులో జాప్యం లేకుండా చూడాలి

**వార్డు ఇన్చార్జి రాంబాబు**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29. ప్రభాతవార్త:

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ(ఎస్ఐఆర్)2026 లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తమ వద్ద ఉన్న ఆధారాలతో సంబంధిత



బూత్ స్థాయి అధికారులను సంప్రదించిన వెంటనే వారి వివరాలను ఎలాంటి జాప్యం లేకుండా అంతర్జాలంలో నమోదు చేయాలని మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ( ఇందిరమ్మ కాలనీ)బారాస ఇన్చార్జి భూక్యా రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన ఈ మేరకు తహశీల్దార్ పి. శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరవ వార్డు పరిధిలోని రెండు పోలింగ్ కేంద్రాలలో వివిధ కారణాలతో నోటీసులు అందుకున్న ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఈప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సమాచారం, పత్రాల సమర్పణ, అంతర్జాల నమోదుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అర్హులైన ఓటర్లందరికి ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు.

# మదర్ డెయిరీ డైరెక్టర్ పదవి బీఆర్ఎస్ ఖాతాలోకి

**గెలుపు కోసం కృషి చేసిన గొంగిడి దంపతులకు హరీశ్‌రావు అభినందనలుడైరెక్టర్‌గా గెలిచిన దొంతిరి సోమిరెడ్డికి సన్మానం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

నార్మూల్ మదర్ డెయిరీ డైరెక్టర్ పదవిని బీఆర్ఎస్ పార్టీ ఖాతాలోకి తీసుకురావడానికి కృషి చేసిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలను బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అభినందించారు. మదర్ డెయిరీ డైరెక్టర్‌గా దొంతిరి సోమిరెడ్డి విజయం సాధించడంపై హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దొంతిరి సోమిరెడ్డిని శాలువాతో సత్కరించి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. మదర్ డెయిరీ డైరెక్టర్ పదవిని పార్టీ ఖాతాలోకి తీసుకురావడంలో గొంగిడి దంపతులు చేసిన కృషిని అభినందించారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ సాధించిన ఈ



విజయాన్ని ఆయన అభినందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, డైరెక్టర్లు సందిల్ల భాస్కర్‌గౌడ్, ఒగ్గు బిక్షపతి, కస్తూరి పాండు, మైలార్‌గూడెం గ్రామ సర్పంచ్ మారెడ్డి కొండల్‌రెడ్డి, రమణరెడ్డి, సతీష్‌రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ప్రణాళిక

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (ప్రభాతవార్త):**

రానున్న 2026-27 ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు, గన్నీ సంచులు, రవాణా, హమాలీలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై సివిల్ సప్లై, వ్యవసాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సన్నాహక శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని వెంకారెడ్డి తెలిపారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా సుమారు 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఐకేపీ, సమాఖ్య సంఘాల సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మహిళా సంఘాలు తదితర సంస్థల ఆధ్వర్యంలో కేంద్రాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం ఏడు రకాల సన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకానికి రూ.2,441 చొప్పున చెల్లించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ కొలిచే పరికరాలు, ప్యాడీ క్లీనర్లు, ధాన్యం శుభ్రం చేసే యంత్రాలు, తూకం యంత్రాలు, ఆటోమేటిక్ జల్లెడ యంత్రాలు తదితరాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరానికి అనుగుణంగా గన్నీ సంచులను అందుబాటులో ఉంచుకోవాలని, కేంద్రాల్లో మంచినీరు, పరిశుభ్రత తదితర



కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ట్యాబ్ ఎంట్రీని ప్రతిరోజూ పూర్తి చేయాలని ఆదేశించారు. పీసీఎస్‌ఎస్‌పీ యాప్‌లోని 16 ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేసిన తర్వాతే ఓపీఎంఎస్ ట్యాబ్‌లకు అనుమతి లభిస్తుందని, ఈ ప్రక్రియను అక్టోబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని వర్షాల బారిన పడకుండా కాపాడుకునేందుకు టార్పాలిన్ కవర్లను తగినంతగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లో పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని వెంకారెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన లారీలు, హమాలీలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నగదు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ హరికృష్ణ, డీఏఓ పుణ్యాల రమణారెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, డీసీఓ మురళి, లీగల్ మెట్రాలజీ, అదనపు డీఆర్‌డీఓ జంగారెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొండమడుగు సమీపంలో రైలు ప్రమాదం

**రైలు ఢీకొన్న సంఘటనలో 350 పైగా గొర్రెలు మృతి.. బాధితుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల, ఎమ్మెల్యే కుంభం, దూదిమెట్ల బాలరాజు.. లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్, ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మెట్టు సమీపంలో బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే మధ్య గొర్రెలు రైలు ఢీకొన్న సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం, మేడ్చల్ మల్కాజ్ గిరి ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల పరిధిలో గల కెపాల్ వద్ద మంగళవారం తెల్లవారుజామున బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే స్టేషన్ మధ్యలో గల కిలోమీటర్ నంబర్ 221,222 వద్ద న్యూఢిల్లీ నుండి హైదరాబాద్ వెళ్తున్న దక్షిణ ఎక్స్ ప్రెస్ రైల్ ఢీకొనడంతో సుమారు 350 పైగా గొర్రెలు మృత్యువాతకు గురయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు అలీ నగర్ కు చెందిన బాలమోని కిష్టయ్యకు చెందిన గొర్రెలు మంగళవారం తెల్లవారుజామున దక్షిణ ఎక్స్ ప్రెస్ రైలు శబ్దానికి భయపడి ఒక్కసారిగా రైల్ పట్టాలపై పరుగులు తీశాయి. ఆ సమయంలో గొర్రెల కాపరి వాటిని అదుపు చేయలేకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బాలమోని కిష్టయ్య కు చెందిన సుమారు 20 లక్షల విలువగల రెండు వందలకు పైగా గొర్రెలు ఈ ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందాయి. ఈ ఘటనపై రైల్వే పోలీసు అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో బాధితుడి కుటుంబంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, షీప్ ,గోట్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడు బాలమోని కిష్టయ్యను పరామర్శించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి న్యాయం చేయాలని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి బాధితుడునీ ఓదార్చి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ భాస్కరరావుకు ఫోన్ మాట్లాడుతూ ప్రమాద వివరాలు తెలిపి బాధితుడికి న్యాయం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితుడికి భరోసాను ఇచ్చారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షిప్ అండ్ గుడ్ ఫెడరేషన్ చైర్మన్ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం తరపున నష్టపరిహార బందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## బాధిత గొర్రెల కాపరికి అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

**బీబీనగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవా**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు కేపాల్ వద్ద రైలు ఢీకొని సుమారు 211 గొర్రెలు మృతిచెందాయి. పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కృష్ణయ్యకు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కేపాల్-కొండమడుగు సమీపంలో గొర్రెలపై రైలు దూసుకెళ్లడంతో సుమారు 350 గొర్రెలు మృతి చెందడం అత్యంత బాధాకరం. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి, ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడు కృష్ణయ్యను పరామర్శించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి తక్షణ అండగా నిలుస్తూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులకు ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు నాణ్యమైన ఆహారం అందించాలి

**వలిగొండ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**



:ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం లొతుకుంట గ్రామంలోని బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని పరిసరాలను, విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. హాస్టల్‌లో నిర్వహిస్తున్న సరుకుల నాణ్యత, పరిమాణాన్ని స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో, ఫుడ్ కమిటీ సభ్యులతో మాట్లాడి హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆదివారం రోజు కూడా తప్పనిసరిగా స్టాఫ్ అందుబాటులో ఉండాలి అని సూచించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయన గ్రామ సర్పంచ్ గండు రాములు విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతి, హాస్టల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సిడిపిఓ వేణుగోపాలరావు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29. ప్రభాతవార్త:

అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచి అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు మెరుగైన సేవలను అందించి వాటిపై అవగాహన కల్పించి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ వేణుగోపాలరావు అన్నారు. పోషణ్ మాసవత్సంలో భాగంగా మంగళవారం గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు నిర్వహించిన మాస (సెక్టార్) సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు అంగన్వాడీ కేంద్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి ప్రీ స్కూల్ పిల్లల సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో డేటా అప్డేట్ చేసుకోవాలని కేంద్రాల ద్వారా లభించే ఆకుకూరలు,పాలు పండ్లు,గుడ్లు, చిరుధాన్యాలు తదితర పౌష్టికాహారంను లబ్ధిదారులకు అందించి వారి



మానసిక ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. అనంతరం ప్రకాష్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నిపున్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కువగా వైరల్ ఫీవర్ ప్రబలే ప్రమాదము నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గర్భిణీలు బాలింతలు మంచి ఆహారం తీసుకొని రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాజీమా మహ్మద్, జూనియర్ అసిస్టెంట్ రాములు,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ -ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య కొండమడుగు సమీపంలో జరిగిన విషాదకర ఘటనలో గొర్రెల యజమాని రైతు కిష్టయ్యకు తీవ్ర నష్టం జరిగిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. అర్ధరాత్రి సమయంలో కుక్కలు,అడవి పందులు బెదిరించడంతో భయపడిన సుమారు 600 గొర్రెల మంద రైల్వే ట్రాక్పైకి రావడంతో,అదే సమయంలో అటుగా వచ్చిన రైలు ఢీకొట్టినట్లు తెలిపారు. ఈప్రమాదంలో కిష్టయ్యకు చెందిన గొర్రెలన్నీ మృతి చెందడం బాధాకరమని,గొర్రెలన్నీ మృతి చెందడంతో సుమారు రూ.40 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని, గొర్రెల పెంపకమే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న కుటుంబం ఒక్కసారిగా తమ జీవనోపాధిని కోల్పోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉందన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కిష్టయ్య కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించడంతో పాటు,



జరిగిన నష్టాన్ని పూర్తిగా అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న బీసీ గొల్ల,కురుమ కుటుంబాలకు ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి, వారి జీవనోపాధిని కాపాడే విధంగా సహాయక చర్యలు చేపట్టాలన్నారు.

## ఉచిత శిక్షణలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

కన్వీనర్ చిలుకూరి శ్యామ్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త:

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ఉపాధి కల్పించి వారి కుటుంబాలు స్వయం సమృద్ధి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో దాదాపు 32 కులవృత్తుల సంబంధించిన విభాగాలలో ఉచిత శిక్షణ కల్పించినట్లు మిర్యాలగూడ నియోజకవర్గం కన్వీనర్ చిలుకూరి శ్యామ్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు కేంద్రప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన పనిముట్లను మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలో 15 వేల మంది ఈ పథకం ద్వారా లబ్ధిపొంది, ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ కాలంలో 4,000 రూపాయల పారితోషకంతో పాటు బ్యాంకు రుణాలు 50 పైసల వడ్డీతో 1 లక్ష రూపాయలను లబ్ధిదారులకు అందించి వారి కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం జరుగుతుందన్నారు.



కుట్టుమిషన్లు, కార్పెంటర్స్ పనిముట్లు, దోభి, బెస్త, చెప్పులు కుట్టేవారికి, గోల్డ్స్మిత్, బొమ్మలు తయారీ సంబంధించిన పనిముట్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ పథకం వచ్చే అక్టోబర్ నెలలో ప్రారంభం కానుందని, సంబంధించిన కుల వృత్తుల వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కో కన్వీనర్ చిల్లంచర్ల అభి, బీజేపీ పట్టణ అధ్యక్షులు బంటు గిరి, ప్రధానకార్యదర్శి కొంగరి వెంకటరమణ, శివరాం, మాదవి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల బహిరంగ వేలం

ఆలయానికి రూ.39.20 లక్షల ఆదాయం

నార్కెట్పల్లి, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:

నార్కట్పల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గుట్ట కింద అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఐదు దుకాణాలకు మంగళవారం బహిరంగ వేలం నిర్వహించారు. 2026 అక్టోబర్ 1 నుంచి 2027 సెప్టెంబర్ 30 వరకు దుకాణాలను నిర్వహించుకునేందుకు నిర్వహించిన వేలంలో హెచ్1 పాటదారులకు దుకాణాలు ఖరారు చేశారు. ఈ వేలం ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.39,20,001 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. దుకాణాల వారీగా వేలం వివరాలుషాపు నెం.1: రూ.13,00,001 మేడి సతీష్,షాపు నెం.2: రూ.8,50,000 కె. విజయలక్ష్మి,షాపు నెం.3:



రూ.4,50,000 బాలెం అండాలు,షాపు నెం.4: రూ.9,20,000 బాలెం జంగులు,షాపు నెం.5: రూ.4,00,000 బాలెం అండాలు సొంతం చేసుకున్నారు. వేలం అనంతరం నిబంధనల ప్రకారం వేలం దక్కించుకున్న పాటదారులు నిర్ణీత మొత్తాన్ని దేవస్థానానికి చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే దేవస్థాన నిబంధనలకు లోబడి మాత్రమే వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, చైర్మన్ వారాల రమేష్ , ధర్మకర్తల మండలి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, వేలం పాటదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కూల్ వాటర్ డిస్పెన్సరీ బహూకరణ

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :

కామినేని వైద్య కళాశాల నార్కట్పల్లికి చెందిన 2023 సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు ఉద్భవ 2026 కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం సుమారు రూ.12 వేల విలువైన కూల్ వాటర్ డిస్పెన్సరీని బహూకరించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చిన వైద్య కళాశాల విద్యార్థులకు పాఠశాల



తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశ నుంచే సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు సేవా భావాన్ని పెంపొందించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా సమాజంపై బాధ్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. నేరడ పాఠశాల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కూల్ వాటర్ డిస్పెన్సరీని అందించడం పట్ల కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగరాజు, హేమలత, రంగ రామలింగయ్య, పోషం లింగస్వామి, కామినేని వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు సాయి రేవంత్, సాత్విక్ గౌడ్, అక్షయ రెడ్డి, అక్షిత్, ధీరజ్, పునీత్ కృష్ణ, ముఖేష్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




## లిటిల్ ఫ్లవర్ విద్యార్థులకు బంగారు పథకాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:




ఈ నెల 27న నల్లగొండ వీరాంజనేయ ఫంక్షన్ హాల్లో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూలు విద్యార్థులు పెదపంగ స్నిగ్ధ,జన్నపాల హాసిని ప్రియ,చెనబోయిన సుజయ్కుమార్లు కటా, కుమిటీ విభాగాలలో మొదటిస్థానంలో నిలిచిబంగారు పతకాలు సాధించారు. విజేతలను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్, విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సీ,హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, కోచ్ శివశంకర్, ప్రసాద్, రాధిక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ దివ్యాంగుల విభాగం జిల్లా కో కన్వీనర్ గా యామిని శ్రీనివాస్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



బీజేపీ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా కో కన్వీనర్ గా మిర్యాలగూడ పట్టణానికి చెందిన యామిని శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు మంగళవారం దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం విస్తృత పథకాలు అమలు చేస్తుందని,ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ దివ్యాంగులకిచ్చిన హామీలు నెరవేర్చేలా దశల వారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి,రాష్ట్ర నాయకులు అహ్మద్ ఖాన్,జిల్లా భాస్కర్, దర్శనం సైదులు,రాకేష్, గంధం రాకేష్,కట్టెబోయిన మల్లయ్య, ఖలీం బాబా,రామిరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ దూర విద్యతో విద్య ఉపాధి అవకాశాలు మెరుగు

హుజూర్ నగర్ టౌన్ సెప్టెంబర్29 ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ ఓపెన్ యూని వర్సిటీ దూరవిద్య ద్వారా ఉన్నత విద్య ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని బి ఆర్ ఏ ఓ యు జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బి ధర్మానాయక్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కౌన్సిలర్ల తో సమీక్షా సమావే శం నిర్వహించి అనం తరం ఆయన మాట్లా డుతూ యూనివర్సి టీ అందిస్తున్న ఆన్ లైన్ లెర్నింగ్ విద్యా సౌకర్యం ద్వారా ప్రపంచంలో ఎక్కడ నుంచైనా తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో యూజీ, పీజీ కోర్సు లు చదువుకునే అవకాశం ఉందన్నా రు. రెగ్యులర్ డిగ్రీ తో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా మరో డిగ్రీ కోర్స్ చదువుకునే అవకాశం ఉందన్నా రు. గ్రామీణ పేద విద్యార్థుల్లో నైపుణ్యా లను వెలికి తీసి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక చక్కని అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఆధునిక అవసరాల కు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను యూనివర్సిటీ అమ లు చేస్తోందని, ము ఖ్యంగా మహిళా, విద్యార్థినులకు



విహ బ్ ద్వారా వ్యాపార భివృద్ధి, ఆవిష్కరణ లు, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ టీసీఎ స్, ఐకాన్, రామానం ద తీర్థ, రాహి, విహబ్ వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని యూనివర్సిటీలో విద్యను అభ్యసించి న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. 2026 విద్యా సంవ త్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫి కెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగు తున్నాయని, అర్హు లైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవా లని సూచించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు, కో ఆర్డినేటర్ ఎస్ బాల రాజు, అధ్యాపకులు సునంద, డాక్టర్ నగేష్, నాగార్జున జాక్తో సైదా నాయక్, అధ్యయన కేంద్ర కౌన్సిలర్లు,సిబ్బంది పాల్గొన్నారు.




# క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకాలు

నేరేడుచర్ల సెప్టెంబర్29 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన క్షేత్ర పాలకుడు ఆంజనేయ స్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచా మృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి కొలచిన దిలీప్ కుమార్ ఆధ్వర్యం లో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా ఆవు పాలు, ఆవు నెయ్యి, పంచదార, గంధం,తేనె, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు పూలమాలలతో పూలతో ప్రత్యేకంగా అలంకరించి తమల పాకులతో పూజ లు నీరాజనా మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం చేశారు,ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు, తాటికొండ వెంకటరెడ్డి, ఉప్పల కృపాకర్, చింతకుంట్ల శ్రీనివాసరావు, మా శెట్టి సైదయ్య, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, జెట్టి వెంకన్న, హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, కొప్పు లక్ష్మీ నారాయణ గౌడ్, చెరుపల్లి కిషోర్, రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, గజవెల్లి వెంకటేశ్వర్లు, ఈగ చిన్న శ్రీనివాస్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు

# సామాజిక సేవలో ఏఐఎస్ఎఫ్ భాగస్వాములు కావాలి

సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు




**నేరేడుచర్ల సెప్టెంబర్29 ప్రభాతవార్త** సామాజిక సేవలో ఏఐఎస్ఎఫ్ భాగస్వాములు కావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు, మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ వార్షికోత్సవాల సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థులకు సంఘం ఉండాలని ఆలోచన చేసి ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ లో నాటి మేధావులు ఎందరో సభ్యులుగా ఉన్నారని భారత మాజీ ప్రధానులైన జవహర్ లాల్ నెహ్రూ అటల్ బిహారి వాజ్ పేయ్ ఐ కే గుజరాల్ లాంటి వారందరూ ఏఐ ఎస్ఎఫ్ లో సభ్యులుగా నాయకులుగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో వందేమాతరం శ్రీనివాస్ టి.కృష్ణ మాదాల రంగారావులు ఏఐఎస్ఎఫ్ లో సభ్యులుగా కొనసాగారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్, ఇన్సాఫ్ మండల కన్వీనర్ ఎస్ కే సయ్యద్ పాషా, బాలాజీ సైదులు యాదవ్ ఏకశ్రీ సమీనా మచ్చ సౌజన్య పాల్గొన్నారు

# ఉత్సాహ భరితంగా బహుమతుల ప్రధానోత్సవం

మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి బాలికల అండర్ 17, అండర్ 14 వాలీబాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. అండర్ 14 మొదటి బహుమతి మేళ్ళచెర్వు మండలానికి, రెండవ బహుమతి గరిడేపల్లి మండలానికి, అండర్17 మొదటి బహుమతి మేళ్ళచెర్వు మండలానికి, ద్వితీయ బహుమతి మఠంపల్లి మండలానికి దక్కాయి. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు భూక్యా రాములు నాయక్, పొనగండ్ల నారపరెడ్డి, గంధం రంగారావు, కొండా ఉపేందర్ రావు, దొంగరి నాగేశ్వరరావు, పిన్ని మధు, యు. నాగేశ్వరరావు, మధనమోహన గుప్తా, శ్రీనివాసరావు, చంద్రశేఖర్రావు, బాలు తో పాటు అనేక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

నేరేడుచర్ల సెప్టెంబర్29ప్రభాతవార్త



నేరేడుచర్లవాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంల మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐపిసి ఆఫీసర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో ప్రధానోపాధ్యాయుడు మామిళ్ళ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు ఉచిత బట్టలు మంచి భోజనం డిజిటల్ క్లాసులు తదితర సదుపాయాలు ప్రభుత్వంకల్పిస్తున్నందున ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు, ఈ కార్య క్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు చారగొండ మల్లికాంబ కోశాధికారి చార గొండ వెంకటేశ్వర్లు వనిత సెక్రటరీ జగన్ శివాని కోశాధికారి వేపాల ఊర్మిల మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్ జులూరు అశోక్ తాళ్లూరు శ్రీనివాస్ పోతుగంటి సత్యనారాయణ ఉపాధ్యాయులు శ్రీదేవి నూర్జహాన్ సైదాబీ విజయ కుమార్ రాములు సరస్వతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల అనేక ఉపయోగాలు

మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త

మండలంలోని రైతు వేదికలో మంగళవారం జరిగిన సమావేశాలలో మండల వ్యవసాయ అధికారి జాటోత్ పద్మ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని రైతులంతా తప్పని సరిగా వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలని వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఎల్నినో, తక్కువ వర్షపాతం గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయశాఖ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణములు

**మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త** స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయములో మంగళవారం సందర్భంగా హనుమచాలీసా పారాయణ ములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజన కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజ కుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్ల సెప్టెంబర్29 ప్రభాతవార్త** సాంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన మంగళవారం నేరేడుచర్ల సెక్టార్ స్థాయిలో 9వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం లో పాల్గొని మాట్లాడుతూ మన ప్రాంతంలో సులభంగా లభించే స్థానిక సాంప్రదాయ ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు స్థానిక ఆహార పదార్థాల వినియోగం ద్వారా పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చని తెలిపారు, అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం అన్నప్రాసన చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి సీడీపీఓ హడావత్ పార్వతి, మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు , ఆర్ఐ చంద్రకళ, హెల్త్ సూపర్వైజర్ దానమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్లు రాజ్యలక్ష్మి, యశోద, ధరణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, సెక్టార్ లీడర్ పాపమ్మ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యానికి నిత్యం వ్యాయామం చేయాలి



**ఆలేరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):**
గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ ఈసీ మెంబర్, ఉత్తమ వైద్యశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మురహరి అన్నారు. ప్రపంచ గుండె భద్రత వారోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురహరి మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవనశైలి, మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి కారణంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా వ్యాయామం చేయాలని సూచించారు. సమతుల, పోషకాహారం తీసుకోవడంతో పాటు జంక్‌ఫుడ్, అధిక నూనె, ఉప్పు, చక్కెర పదార్థాలను తగ్గించాలన్నారు. ధూమపానం, మద్యపానం, గుట్కా వంటి చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ ఆరోగ్యాన్ని పర్యవేక్షి ంచుకోవాలన్నారు. ఛాతీలో నొప్పి, ఎడమ భుజంలో నొప్పి, ఆయాసం, చెమటలు పట్టడం వంటి గుండెపోటు లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిరక్ష ్యం చేయకుండా వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారి గుండెకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని తెలిపారు.



## వాలంటీర్ కు వేతనాలు అందజేత

**రాజాపేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త.**
నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని కంచర్ల రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ప్రాథమిక పాఠశాల చల్లూరు నందు ఏర్పాటుచేసిన విద్యా వాలంటీర్ గుంటి శిరీష కు ఒక నెల వేతనాన్ని5000 రూపాయలను అందించారు. బాలబాలికలను, ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు తాను కంకణబద్ధుని కంకణబద్ధున్ని అన్నాడు. ప్రతి ఒక్కరూ విద్యకు అండగా నిలవడం అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. చల్లూరు ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధాన ఉపాధ్యాయులు ఝాన్సీ మాట్లాడుతూ రామచంద్ర రెడ్డి ఔదార్యం సేవాభావం సామాజిక బాధ్యత అభినందనీయమని అన్నారు విద్యాభివృద్ధికి వారు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని సమాధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీను ఉపాధ్యాయులు సరిత సందీప్ పాల్గొన్నారు.

## వృద్ధ తల్లిదండ్రుల పోషణ బాధ్యత ఎవరిది

**.రాజాపేట: సెప్టెంబర్ 29 ప్రభాతవార్త c**
వృద్ధుల, క్షేమ,సాధికారత వారోత్సవాలలో భాగంగా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల శాఖ, ఎంఈఓ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో రఘునాథపూర్ పాఠశాల విద్యార్థులకు “ తల్లి దండ్రుల వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది “ అను అంశం పై వ్యాసరచన పోటిలు మంగళవారం నిర్వహించారు.. ఈ పోటీలలో బీతోజు మహేష్ 10 బి ప్రధమ, చాగంటి సాయి వర్షిత 10 ఏ ద్వితీయ, పొట్టబత్తిని కృష్ణ 10ఏ తృతీయ గా గెలుపొందారు. ఈ కార్యక్రమం లో శివరామకృష్ణ, తెలుగు పండితులు శ్రీహరి, స్వప్న, మండల టి ఏ ఎస్ సి ఏ ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, గ్రామ శాఖ కార్యదర్శి పెండెమ్ సుదర్శన్ పాల్గొన్నారు.

## 16వ విడత సామాజిక తనిఖీలో రూ.12,103 రికవరీకి ఆదేశం.

**..ఆలేరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)**



:ఆలేరు మండలంలో 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండలంలోని 355 పనులకు సంబంధించి రూ.3,63,95,815 వ్యయంపై సామాజిక తనిఖీ బృందం సెప్టెంబర్ 17 నుంచి 28వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనంతరం గ్రామసభలు నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావేదికలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం రూ.12,103 రికవరీకి అధికారులు ఆదేశించారు. ఇందులో ఏఈ (పీఆర్)కి రూ.1,878, టెక్నికల్ అసిస్టెంట్లకు రూ.4,000, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.921, పంచాయతీ కార్యదర్శులకు రూ.2,129, ఫీల్డ్ అసిస్టెంట్‌కు రూ.3,175 చొప్పున రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ జి. సురేష్, ఏపీఓ మందడి ఉపేందర్‌రెడ్డి, ఏపీఎం ఆర్. ఆదిత్యవర్ధన్, ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ అనురాధాదేవి, ఎస్‌టీఎం తిరుపతి, ఎస్ఆర్‌పీ వెంకన్న, ఏపీఓ ఎన్. అరుణకుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు వై. రామచంద్రయ్యచారి, ఎం. మానస, కంప్యూటర్ ఆపరేటర్లు లక్ష్మీ ్ర, స్వరాజ్యం, సరళతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, హక్కుదారులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**..ఆలేరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త.**



హిందూ దేవుళ్ళ ను కించపరిచే విధంగా దూషించిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే గేట్ సమీపంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ మాట్లాడుతూ. ఒక ఉన్నతమైన పదవిలో ఉండి హిందూ దేవుళ్లను కించపరచుతూ మాట్లాడడం ఆయన నీచత్వానికి నిదర్శమని తెలిపారు. ఎంతోమంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ కులమతాల మధ్య చిచ్చు పెడుతూ ఓటు రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి కి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మన మతాన్ని పూజించు పర మతాన్ని గౌరవించు అనే నినాదంతో దేశ పౌరులంతా కులమతాలకు అతీతంగా ఉంటూ ఐక్యమత్యంతో ఉంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మతసామరస్యాలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో అల్లర్లు చేసే విధంగా ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను కించ పరిచే విధంగా మాట్లాడితే బీజేపీ పార్టీ ఊరుకోదని కాంగ్రెస్ నాయకులను ప్రజల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఐడియా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిలు ఎలగల వెంకటేష్, శేషత్వం అమరేందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బందెల సుభాష్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుమ్మరిండ్ల లక్ష్మి ్ర మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన ఓ బి సి జిల్లా కార్యదర్శి ఎగ్గిడి సంపత్ మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి సాయి ప్రసాద్ బూత్ అధ్యక్షుడు బీజని కొమురయ్య, బందెల విష్ణు రచ్చ రాము తదితరులు పాల్గొన్నారు.




## బాలల సంరక్షణపై శాఖల సమన్వయంతో చర్యలు

**డ్రగ్స్, బాల్య వివాహాలు లేని గ్రామాలే లక్ష ్యం.**
**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**
బాలల సంరక్షణ విషయంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి, పిల్లల సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో యూనిసెఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, పిల్లల సమస్యల పరిష్కారంలో అధికారుల పాత్రపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లల సమస్యల విషయంలో ఎక్కడా లోపాలు లేకుండా ప్రతి అధికారి తన బాధ్యతగా తీసుకొని పనిచేయాలని సూచించారు. బాలల సంరక్షణకు సంబంధించి శాఖల వారీగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, జిల్లాలో డ్రగ్స్, బాల్య వివాహాలు లేని గ్రామాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సదస్సులో చర్చించిన అంశాల ఆధారంగా క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. సదస్సులో బాలల సంరక్షణ, పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, వాటి మధ్య ఉన్న వ్యత్యాసాలు, సామాజిక వ్యవస్థలు పిల్లలపై చూపుతున్న ప్రభావంపై అధికారులు చర్చించారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వివిధ శాఖల వద్ద ఉన్న గణాంకాలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూనిసెఫ్ హైదరాబాద్ వనరుల వ్యక్తి ఫిలిప్పే మాట్లాడుతూ పిల్లల సమస్యలపై ప్రభుత్వ శాఖలు సమన్వయంతో స్పందించాల్సిన తీరును వివరించారు. పిల్లల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పిల్లలు, ప్రజలకు బాలల హక్కులు, సంరక్షణ, సమస్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఆర్వో ప్రేమ్ రాజ్, శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్ రవితేజ, అనుష, టి.వసంత్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. నరసింహారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విశాల్ ధార, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డీఐఈఓ సులోచన రాణి, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, పోలీస్, రవాణా, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న కాశీ పీఠాధిశ్వరులు శివనా గేంద్ర సరస్వతి మహా స్వామీజీ

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 29, (ప్రభాత వార్త ):c**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్ర నరసింహస్వామి దేవస్థానం లో మంగళవారం ఉదయం కాశీ పీఠాధిపతి, పరమహంస పరివ్రాజకాచార్య శివ నాగేంద్ర సరస్వతి మహాస్వామీజీ వారు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ ముఖం ద్వారం వద్ద పూర్ణ కుంభం తో స్వాగతం పలికి, గర్భాలయంలోని స్వామి వారికి స్వర్ణ పుష్పర్చనను చేశారు. అనంతరం ఆయన భక్తులకు ప్రవచనం చేశారు. అలాగే అనుబంధాలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చ కులు స్వాగతం పలకడం జరిగింది. స్పటికలింగానికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు, కార్యనిర్వహణాధికారి ప్రసాదములు మరియు స్వామి వారి చిత్ర పటం అందజేశారు. ఈ కార్య క్రమం లో ఆలయ ప్రధాన ర్చకులు కందూరి వెంకటా చార్యులు, సురేంద్రచా ర్యులు, మాధవచార్యులు, శ్రీనాధచార్యులు, మంగళ గిరి నరసింహ మూర్తి, అధికారులు సురేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలి

సీపీఎంఎస్ఐఆర్‌తో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త



: కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీను డిమాండ్ చేశారు. మంగళవారం అర్వపల్లి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం ముగ్గురు కమిషనర్లతో కూడిన రాజ్యాంగ సంస్థ అని, నిర్ణయాలు సమిష్టిగా లేదా మెజార్టీతో తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వజ్జ శ్రీను అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషనర్ల మధ్య అభ్యంతరాలు వ్యక్తమైన విషయాన్ని ప్రస్తావిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకన్న, విజయ్, నర్సయ్య, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పించన్ల వెరిఫికేషన్‌పై ఆరా

మోతె,సెప్టెంబర్29 ప్రభాతవార్త..



మండల పరిషత్ కార్యాలయంలో పింఛన్ల వెరిఫికేషన్, ఆన్‌లైన్‌లో వివరాల నమోదును జడ్పీ సీఈఒ శిరీష మంగళవారం పరిశీలించారు. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి.. వెరిఫికేషన్ ఎంతవరకు పూర్తయింది, క్షేత్రస్థాయిలో పరిశీలన ఎలా నిర్వహిస్తున్నారనే వివరాలను ఎంపీడీవో, ఎంపీవో ని అడిగి తెలుసుకున్నారు.వెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో పూర్తిగా నమోదు చేయాలని, పరిశీలన అనంతరం సంబంధిత అధికారులు సంతకాలు చేయాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ.. వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విజి రాంజీ పథకం కింద చేపడుతున్న పనుల ప్రణాళిక, అంచనాలు, పురోగతిని పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్‌కుమార్, ఎంపీవో కృష్ణవంశీ, ఈసీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణాలు మరింత అభివృద్ధి

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 29ప్రభాతవార్త.

అంతర్గత రోడ్ల నిర్మాణంతో పట్టణాలు మరింత అభివృద్ధి చెందడం చెందడానికి దోహదపడతాయని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14 వ వార్డు రాజేంద్రనగర్ లో రూ. 15 కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ వ్యాప్తంగా అభివృద్ధి చేయనున్న అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి మంగళవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అగ్రస్థానంలో నిలిపేందుకు ముమ్మర ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ ఈదుదుల మస్తాన్ బాబు, మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ఇళ్ల డ్రాలో ఉద్రిక్తఅనర్హులకుకేటాయించారంటూచీ లబ్ధిదారుల ఆగ్రహం

మద్దిరాల సెప్టెంబర్ 29 ప్రభాత వార్త:



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు నిర్వహించిన డ్రా కార్యక్రమం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇళ్ల కేటాయింపులో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు అవకాశం కల్పించారంటూ పలువురు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న నిరుపేద కుటుంబాలకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ అధికారులను నిలదీశారు.కేటాయింపుల ప్రక్రియను పూర్తిగా పరిశీలించి, అర్హత కలిగిన లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలని వారు డిమాండ్ చేశారు. దీంతో డ్రా నిర్వహిస్తున్న ప్రదేశంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తబిత మాట్లాడుతూ హౌసింగ్ పిడి జపాన్ హమీద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి 63 మంది లబ్ధిదారులకు డ్రా పద్ధతిలో నెంబర్స్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. లబ్ధిదారులుఇళ్లకేటాయింపులో పారదర్శకత పాటించాలని, అనర్హుల ఎంపికపై విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోసత్యనారాయణరెడ్డి సర్పంచ్ రాంపాక నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## అర్వపల్లి చౌరస్తాలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు పనులు ప్రారంభం



జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, జగ్జీవన్‌రామ్ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు మంగళవారం పనులు ప్రారంభించారు. తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామేలు గతంలో శంకుస్థాపన చేసిన ప్రాంతంలో విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి వేల్పుల రమేష్, జై బాపు-జై భీమ్-జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి, అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, మాజీ జెడ్పీటీసీ కొర్ర పిడత అవిలయ్య, అర్వపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని మనోహర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటికాల చిరంజీవి, తుంగతుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కేసాని రాహుల్, గుడిసె కిరణ్, 6వ వార్డు ఇన్‌చార్జి అంకిరెడ్డి అంజి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి

మోతె,సెప్టెంబర్29,ప్రభాతవార్త.

.నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. మోతె మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.17,06,550 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కోదాడలోని క్యాంపు కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ సాయం అందడంతో తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని లబ్ధిదారులు తెలిపారు. తమకు సహాయం అందించిన ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి పుల్లారావు ,సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు , నాయకులు, పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త



## అధికారం అడ్డం పెట్టుకొని గిరిజన రైతు భూమిని లాక్కుంటున్నారు

బానోత్ నాగు నాయక్‌భూమిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి

జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త):



అధికారం అడ్డం పెట్టుకొని తమలాంటి గిరిజన రైతుల భూములను లాక్కుంటున్నారని బానోత్ నాగు ఆరోపించారు. తన భూమి వివాదంపై న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం కొమ్మాల గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డిని ఆశ్రయించి, ఆయనతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం మండలం కాసర్లపహాడ్ శివారులోని కొమ్మాల ఆవాస గ్రామం మెడిబావి తండాకు చెందిన కొందరు రైతుల వద్ద నుంచి అధికార పార్టీ నాయకుడు సుమారు 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి, తన పేరుతో పాటు కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అదే భూమిలో తనకు సంబంధించిన 3.23 ఎకరాలను 2012 13లో తప్పుడు పత్రాలతో తన అల్లుడు పేరుపై రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆరోపించారు. దీనిపై అప్పటి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయగా 1.02 ఎకరాలను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు, మిగిలిన భూమిని 2018లో కుటుంబ సభ్యుల పేర్లపై గిఫ్ట్ డీడ్ చేసినట్లు నాగు తెలిపారు.అనంతరం అధికార పార్టీ నాయకుడి కుటుంబ సభ్యుల పేరుపై ఉన్న ఐదు ఎకరాల భూమిలో 30 కుంటలను రాజానాయక్ తండాకు చెందిన రైతుకు రిజిస్ట్రేషన్ చేసి, హద్దులు వేరుగా ఉన్న తన భూమిని ఆ రైతుకు చూపించారని నాగు ఆరోపించారు. తన కబ్జాలో ఉన్న భూమిలో వరి పంట సాగు చేయగా కొందరు వ్యక్తులు వచ్చి భూమి తమదంటూ బెదిరించి పంటను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురిచేశారని వాపోయారు. పంటను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని నాగు డిమాండ్ చేశారు. ఈ విషయంపై పోలీసులను సంప్రదించి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరినా పట్టించుకోలేదని, పైగా తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. తన భూమిని న్యాయబద్ధంగా కొనుగోలు చేసి ఉంటే భూమిపై సమగ్ర విచారణ జరిపించాలని, రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, హద్దులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి తనకు న్యాయం చేయాలని నాగు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు. చీ

## కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించిన తాసిల్దార్

మద్దిరాల సెప్టెంబర్ 29ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తాసిల్దార్ తబిత ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా వారు స్టోర్ రూమ్స్, కిచెన్ రూమ్, బాత్రూంలు,వాష్ ఏరియాలను పరిశీలించారు కూరగాయలు సప్లై చేసే వారితో మాట్లాడి తాజా కూరగాయలు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తేజశ్రీ పాల్గొన్నారు.



# మక్త అనంతారంలో పోషణ మాసం కార్యక్రమం

**బీబీనగర్, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త..**

బీబీనగర్ మండల పరిధిలోని మక్త అనంతారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ ధర్నా బోయిన కేలేందర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పోషణ మాసం పై ప్రతిజ్ఞ నిర్వహించారు. అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్. ఉమా మాట్లాడుతూ పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని, పిల్లలకు రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార



పదార్థాలను అందించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వయస్సుకు తగిన ఆహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు గీత, అంగన్వాడీ టీచర్ కనకదుర్గ, ఆశ వర్కర్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్14, అండర్17 మల్కంబ్ ఎంపిక

**పోటీలుచౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవా**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని ట్రినిటీ హైస్కూల్ ప్రాంగణంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అండర్14, అండర్17 బాల, బాలికల మల్కంబ్ ఎంపిక పోటీలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్14, అండర్17 విభాగాల బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారుల ప్రతిభ, నైపుణ్యం, క్రీడా ప్రదర్శన ఆధారంగా ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ మల్కంబ్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ మల్కంబ్ క్రీడ విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, సమతుల్యత, ఏకాగ్రత, చురుకుదనం, క్రమశిక్షణ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవకాశాలు కల్పించడమే ఈ ఎంపిక పోటీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, మల్కంబ్ వంటి భారతీయ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించి, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆకాంక్షి ంచారు.తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు ఎంపికైన క్రీడాకారులుఅండర్14 బాలికలుఎన్. వైష్ణవి, ఎం. మేఘన, పి. హారిణి, కె. కావ్య శ్రీ, చ. హర్షిత,ఎన్. నిత్య



శ్రీలు ఉన్నారు.అండర్14 బాలురుబి. చరణ్, వేదమానస్, డి. యశ్వంత్, చ. విఘ్నేష్, చ. సంజయ్ కుమార్, బి. ఆదిత్యలున్నారు.అండర్17 బాలురుచ. దీక్షి త్, యు. రాధే శ్యామ్, పి. శశాంక్, జి. చిద్విలాస్, కె. కరణ్, ఎ. సాయికార్తిక్ లు ఉన్నారు.అండర్17 బాలికలుఎ. ఆకాంక్ష, ఎన్. మోక్షి త, కె. కృతిక, ఎ. వైష్ణవి, ఎస్. సహితి, జి. ప్రణవిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల పీఈటీఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి, ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి లింగయ్య, జెడ్‌పీహెచ్ఎస్ కోయిలగూడెం పాఠశాల ఉపాధ్యాయులు మట్టయ్య, ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కె.వి.బి. కృష్ణారావు, ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కమ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల, తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం. గోపాల్ తో పాటు వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

## మోదీ సేవా ప్రస్థానం స్ఫూర్తి దాయకం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 పభాతవార్త.**

నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా యాదవ్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాసేవకు అంకితమై దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మోదీ సేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా పేదలు, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్నదానం వంటి కార్యక్రమాలు మానవతా విలువలను చాటి చెబుతాయని, సేవా భావాన్ని మరింతగా విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జక్కలి రాజు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బీజేపీ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన ఐలయ్య యాదవ్,ఓబీసీ మోర్చా పట్టణ, మండల అధ్యక్షులు చీకురి సాయిరాం, నాతి సురేష్, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం,పార్టీ



ప్రధాన కార్యదర్శి యాస అశోక్ రెడ్డి,బీజేవైఎం నాయకులు దిండు భాస్కర్,ఉపసర్పంచ్ బోయ సదానందం, వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి,గుండెపురం ప్రతిభ నరేష్, తెలుకుంట్ల శ్రీధర్, రేఖ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**మోతె, సెప్టెంబర్29 ప్రభాతవార్త..**



మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించేందుకు విద్యుత్ శాఖ ఏడీ వనజ పలు ప్రాంతాలను పరిశీలించారు. స్థల విస్తీర్ణం, విద్యుత్ లైన్ల అనుసంధానం, పరిసర పరిస్థితులు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశీలన చేశారు.మండలంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సబ్‌స్టేషన్ ఏర్పాటుతో సరఫరా వ్యవస్థ మెరుగుపడటంతో పాటు లోవోల్టేజీ, విద్యుత్ అంతరాయాల సమస్యలు తగ్గే అవకాశం ఉందని ఏడీ తెలిపారు. అనువైన స్థలాన్ని ఖరారు చేసిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మైన్ బిక్షం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పబ్బు రాజు గౌడ్ ను పరామర్శించిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**చౌటుప్పల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త..**

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాతృమూర్తి వజ్రమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మల్కాపురంలోని పబ్బురాజు గౌడ్ స్వగృహంకు విచ్చేసి పబ్బు వజ్రమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మ గౌడ్, ఆంధోల్ మైసమ్మ దేవాలయం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి, కౌన్సిలర్ బద్రి గాలయ్య,సిమాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు సభ్యులు పక్కిరు వంశీధర్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త..**

రెతులను కాపాడు కోవాల్సిన బాధ్యత మన పైన ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చిమ్మిర్యాల గ్రామంలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ కు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులు లేవు కేవలం వర్షాధారం పై ఆధారపడి పంటల సాగు చేస్తున్నారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మునుగోడు నియోజకవర్గమే అత్యంత వెనుకబడిన ప్రాంతమన్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీరు ఎక్కడి నుంచి తీసుకురావాలనేది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డిసైడ్ చేయలేకపోయిందన్నారు. ఏదుల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్ కు నీరు తీసుకొస్తున్నాం. ఈ సంవత్సరం కరువు పరిస్థితులు ఉన్నాయి. వచ్చే వేసవి వరకు త్రాగునీటికి కూడా కటకటా ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. వాటిని అధిగమించడానికి ఇప్పటినుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. కరెంటు సప్లై లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. నారాయణపూర్ మండలం పుట్టపాక వద్ద 132కెవి సబ్స్టేషన్ తొందరలోనే నిర్మిస్తామన్నారు. నాంపల్లి మండలంలో మరొక 132 కెవి సబ్ స్టేషన్ తొందర్లోనే రాబోతుందన్నారు. కరెంటు సమస్యలు తలెత్తకుండా ఎక్కువ సబ్స్టేషన్లు మంజూరు చేయించి నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గంలో కరెంటు సమస్యల పరిష్కారానికి, నూతన సబ్ స్టేషన్ల మంజూరు, నూతన ట్రాన్స్ఫార్మర్లు ఎప్పటికప్పుడు తీసుకురావడానికి విద్యుత్ శాఖలో అనుభవం ఉన్న రిటైర్ అయిన వ్యక్తిని ప్రత్యేకంగా నియమించడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల హైడల్ పవర్ ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలను అందరూ అర్థం చేసుకోవాలన్నారు. కరెంటు సమస్యలపై ప్రతిరోజు ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామన్నారు రైతులకు ఇబ్బందులు కలగకుండా కాపాడుకుంటాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జయపాల్ రెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సంకష్ట హర చతుర్థి అర్చనలు, అభిషేకములు

మేళ్ళచెర్వు సెప్టెంబర్29 ప్రభాతవార్త



స్థానిక శ్రీ అరకల గణపతి, శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి, ప్రియా కాలనీలో గల విజయగణపతి ఆలయాలలో మంగళవారం గణపతి స్వామివారికి అత్యంత ముఖ్యమైన ప్రీతి కరమైన సంకష్ట హర చతుర్థి సందర్భంగా అర్చనలు, అభిషేకములు, శ్రీ లక్ష్మీ గణపతి హెమములు, మంగళ హారతులు, గోమాతకు పూజలు, దైవనామస్మరణ భజన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలం లోని అన్ని గ్రామాలలో పరిశ్రమ కాలనీలలో గణపతి స్వామి వారికి ప్రత్యేక భక్తి శ్రద్ధలతో అర్చనలు, అభిషేకములు నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, భానుకిరణ్ శర్మ, సాయి మహేష్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ సహకారంతో పాలక వీడు సమగ్రాభివృద్ధి

### బొత్తలపాలెం గ్రామానికి 1.50 లక్షలు మంజూరు ....

### జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోతిలాల్



**పాలకవీడు సెప్టెంబర్29 ప్రభాతవార్త** రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాలకవీడు మండలం సమగ్ర అభివృద్ధిచెందు తుందని అని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోత్ మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ చొరవతో ఆర్ అండ్ బి శాఖ నుండి పాలక వీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి 1.50 కోట్ల గోపాల నిధులు మంజూరి చేయించారని తెలిపారు. ఈ నిధులతో బొత్తలపాలెం గ్రామం ప్రారంభం నుండి గ్రామం చివరి వరకు పాలకవీడు మండల కేంద్రానికి వెళ్లే రహదారికి ఇరువైపులా పటిష్టమైన డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.త్వరలో మంత్రి ఉత్తమ్ చే శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు.హుజూర్ నగర్ శాసనసభ్యులు గా, జిల్లా మంత్రిగా పాలకవీడు మండల సర్వతో ముఖాభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న సహాయ సహకారాలు చిరస్మరణీయమని అన్నారు, మంత్రి సహాయంతో తండాలు, గ్రామాలు నగరాలతో సమానంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే నిధులు మంజూరు చేసి పరిష్కరించడం పట్ల మోతిలాల్ కృతజ్ఞతలు తెలిపారు

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

**మఠంపల్లి. సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధి దారులకు సర్పంచులు మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను అంద జేశారు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతోమఠంపల్లి గ్రామపంచాయతీలో కార్యాలయంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని మఠంపల్లి గ్రామ సర్పంచ్ ఏశ మల్ల వీరలక్ష్మి పాపయ్య వార్డ్ మెంబర్లు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు సన్నబియ్యం రేషన్ కార్డులు పంపిణీ, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు కార్యక్రమంలో వార్డు మెంబర్ జయభారత్ రెడ్డి రేషన్ డీలర్లు కొండేటి సుధాకర్ రెడ్డి, వల్లభ దాసు వీరస్వామి, అధికారులు గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సమాజంలోని సామాజిక అస్పృశ్యత ను తొలగించడానికి జాగృతం చేసిన గొప్పకవి గుర్రం జాషువా



**హుజూర్ నగర్ , గరిడేపల్లి , సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** సమాజం లోని సామాజిక అస్పృశ్యత ను తొలగించడానికి తన కలం ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన గొప్ప కవి గుర్రం జాషువా అని జాషువా సాహిత్య వేదిక హుజూర్నగర్ కమిటీ గౌరవాధ్యక్షులు బయ్యారపు రామారావు,గంధం జానయ్య, నందిపాటి సైదులు అన్నారు. గుర్రం జాషువా 131వ జన్మదిన వేడుకలు హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ లో ఘనంగా జరిగాయి . జాషువా జయంతి సందర్భంగా వివిధ పాఠశాలలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులను ఉపాధ్యాయురాలను వారి నైపుణ్యతను గుర్తించి జిల్లా స్థాయి ,మండల స్థాయి అవార్డు లు పొందిన టీచర్లను శాలువా మెమెంటో పూలదండలతో ఘనంగా సత్కరించారు . ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక సమానత్వానికి స్వరం ఇచ్చిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు . తెలుగు సాహిత్య చరిత్రలో తనదైన ప్రత్యేక ముద్ర వేసిన మహాకవి గుర్రం జాషువా అని తెలుగు సాహిత్యంలో ఆయన స్థానం చిరస్మరణీయం అని అన్నారు .ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర , నందిపాటి జ్యోతి బాబు, రేమిడాల సైదులు ,నెమ్మాది సతీష్ ,బుర్ర వీరయ్య ,మీసాల జనార్ధన్ ,మీసాల నరసింహారావు, నందిగామ జనార్ధన్ ,గోవింద్ ,శ్రీను, పల్లవి, వనిజ ,మీసాల వెంకటరమణ, భీమపొంగు సుధారాణి ,పి సజ్జన కుమారి ,బయ్యారపు శ్రీదేవి ,నందిగామ సీతారాములు ,బి ఇందిరా ,కమిటీ సభ్యుడు వేల్పుల మోషే ,టి ఎమ్మార్పీఎస్ మేళ్లచెరువు మొక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కరక్కాయల గూడెం గ్రామ సర్పంచ్ మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ లోని మంత్రి కార్యాలయంలో మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన బుడిగేం శ్రీనివాసరావు రూ.60 వేలు, పబ్బతి జ్యోతి రూ.60వేలు, నరేడ్ల కమలమ్మ రూ. 33500, పిల్లుట్ల వీరయ్య రూ. 27 వేలు, పార్థనబొయన గోవర్ధన్ రూ.17 వేలు మంజూరైన రిలీఫ్ అండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ఉన్నాయన్నారు. ఆస్పత్రిలలో చికిత్స కోసం ఎంతో ఖర్చులు పెట్టుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ సత్యనారాయణ, ఉప సర్పంచ్ చింతకుంట్ల సైదయ్య ,చింతకుంట్ల వీరబాబు, పాల్గొన్నారు.

## మండల సేవాదళ్ అధ్యక్షులుగా గొడిసెల నగేష్

**రాజాపేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ సేవాదల్ రాజాపేట మండల అధ్యక్షుడు గా గొడిశెల నగేష్ ని ఎన్నుకోగా మంగళవారం ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్, దూది వెంకటాపురం సర్పంచ్ నడిమింటి నరేష్, కాంగ్రెస్ నాయకులు బయన్న కనుకరాజు యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## వార్త"కు స్పందించిన ప్రభుత్వ విప్.

రాజాపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త




ఆలేరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా పూర్తిస్థాయిలో వారంలోగా అరికట్టేందుకు పోలీసు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. 29వ తేదీ వార్త దినపత్రికలో ప్రచురితమైన "ఇసుకకు రాత్రి రెక్కలు... పగలు డంపింగ్ రాత్రి దందా" అనే వార్తకు ఆయన ఘాటుగా స్పందించారు. అక్రమ ఇసుక రవాణా దందాపై రెవెన్యూ పోలీసు అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే వాగుల వద్ద పోలీసుల రెవెన్యూ అధికారుల నిఘా పర్యవేక్షణ నిత్యం కొనసాగాలని సూచించారు. అన్ని మండలాల పోలీసు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు బీర్ల ఐలయ్య చెప్పారు. ఎలాంటి పైరవీలకు తలగొద్దని, ఎంతటి వారైనా అక్రమ ఇసుక రవాణా పై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలన్నారు. కేవలం ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ అభివృద్ధి పనులకు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్ధారణ చేసుకొని ఇసుక అనుమతి ఇవ్వాలని సూచించారుటిఆర్ఎస్ పాలనలో ఆలయ ట్రస్టు ఏర్పాటు చేయకుండా అభివృద్ధికి నిరోధకులుగా మారారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారదర్శకంగా గుట్ట ట్రస్టును ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని ఆలేరు మాజీ ఎమ్మెల్యే పనికిరాని మాటలు మాట్లాడుతున్నట్లు విమర్శించారు. ఆలేరు అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని బీర్ల ఐలయ్య చెప్పారు. భూకబ్జాదారుడని విమర్శిస్తున్న వారు ఆధారాలు చూపిస్తే దేనికైనా సిద్ధమేనని ఆయన సవాల్ చేశారు. సర్పంచ్ స్థాయి నుండి ప్రభుత్వ విప్పు వరకు బీసీ బిడ్డ ఎదుగుదలను చూసి ఓర్వలేక చేస్తున్న విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ఆలేరు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నట్లు బీర్ల ఐలయ్య చెప్పారు.

## రాజపేట మండలంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రాజపేట మండలంలో ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా సింగారం గ్రామంలో ప్రజలను కలుసుకున్న బీర్ల ఐలయ్య గ్రామస్థులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.అనంతరం కొత్తజాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గ్రామస్థులకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామపంచాయతీ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పాముకుంట గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు కూడా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాజపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన నిత్యావసర సరుకులు అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

# గ్యాస్ ఈ కేవైసీ నేటితో గడువు ముగింపు

**▸గ్యాస్ ఈ కేవైసీ నేటితో గడువు ముగింపు**

**▸ఈ కేవైసీ చేయకుంటే గ్యాస్ సబ్సిడీ కట్**

**▸ఉమ్మడి నల్గొండ జిల్లాలో 10.50 లక్షల కనెక్షన్లు**

**▸80 ఏజెన్సీల పరిధిలో వినియోగదారులు..**

**▸ అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ నిలిపివేత**

యాదాద్రి భువనగిరి బ్యూరో , (ప్రభాతవార్త):




గ్యాస్ వినియోగదారులపై డెడ్‌లైన్ కత్తి వేలాడుతోంది. ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు ఇచ్చిన గడువు సెప్టెంబర్ 30తో ముగియనుండగా.. అక్టోబర్ 1 నుంచి ఈకేవైసీ చేయని వినియోగదారులకు సబ్సిడీ గ్యాస్ నిలిపివేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని లక్షలాది మంది గ్యాస్ వినియోగదారులు గడువులోగా కేవైసీ పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 80 గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు సేవలందిస్తున్నాయి. మొత్తం 10,50,496 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో నల్గొండ జిల్లాలో 4,84,100, సూర్యాపేట జిల్లాలో 3,66,374, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,06,022 కనెక్షన్లు ఉన్నాయి. మూడు జిల్లాల గణాంకాలను కలిపితే 10,56,496 వస్తుండగా, ఏజెన్సీల వారీగా ఇచ్చిన మొత్తం సంఖ్య 10,50,496గా పేర్కొనడం గణాంకాల్లో వ్యత్యాసాన్ని చూపుతోంది. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడం, నకిలీ లేదా అనర్హులైన లబ్ధిదారులను గుర్తించడం, అర్హులైన వినియోగదారులకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనం అందేలా చూడడం లక్ష్యంగా కేవైసీని తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30లోగా కేవైసీ పూర్తి చేయాలని




అధికారులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గ్యాస్ కనెక్షన్లలో ఉజ్వల, దీపం, సాధారణ కనెక్షన్లు ఉన్నాయి. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం ఉజ్వల కనెక్షన్లు 12,514, దీపం కనెక్షన్లు 2,04,024, సాధారణ కనెక్షన్లు 7,26,956గా ఉన్నాయి. ఈ మూడు విభాగాలను కలిపితే 9,63,494 కనెక్షన్లు అవుతున్నాయి. కాగా మొత్తం కనెక్షన్లతో పోలిస్తే మిగిలిన సంఖ్యపై కూడా అధికారిక గణాంకాల్లో స్పష్టత అవసరం ఉంది. జిల్లాల వారీగా చూస్తే నల్గొండలో 4,84,100 కనెక్షన్లు ఉండగా, సూర్యాపేటలో 3,66,374, యాదాద్రి భువనగిరిలో 2,06,022 కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం వినియోగదారుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుంటే నేడే చివరి రోజు కావడంతో కేవైసీ కోసం ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఈకేవైసీ పూర్తి చేయని వినియోగదారులకు అక్టోబర్ 1 నుంచి సబ్సిడీ నిలిచిపోయే అవకాశం ఉండటంతో గడువు ముగిసేలోపు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గ్యాస్ వినియోగదారులకు సూచిస్తున్నారు. చివరి రోజు వరకు వేచి ఉండకుండా సంబంధిత గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈకేవైసీ వివరాలను ధ్రువీకరించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## సహకార సంఘాలను పాలకవర్గాలు కంటికి రెప్పలా కాపాడాలి

మోత్కూర్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



సహకార సంఘాలను పాలకవర్గాలు అధికారులు కంటికి రెప్పలా కాపాడి రైతుల మూలధనాన్ని దుర్వినియోగాన్ని చేయకూడదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మోత్కూర్ సహకార సంఘం 59వ సర్వసభ్య చైర్మన్ పేల పూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. రైతులు అవిశెట్టి అవిలిమల్లు, యాదిరెడ్డి, మాట్లాడుతూ సహకార సంఘంలో చిరు వ్యాపారాల పేర రుణాలు ఇచ్చి మరియు పెట్రోల్ బంకు పేరా డీజిల్ పెట్రోల్ నిలువలను అమ్ముకొని రైతుల సహకార సంఘాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వీటిపై స్పందించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామెల్ మాట్లాడుతూ సహకార సంఘాలకు ఆయువుపట్టు రైతుల మూలధనమేనని అలాంటి రైతుల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందని ఆయన అన్నారు దత్తప్పగూడెం పెట్రోల్ బంక్ లో నిల్వ ఉన్న డీజిల్ పెట్రోల్ వాటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని బ్యాంకు కార్యదర్శి లక్షి మ్మకి ఆదేశించారు. రైతుల ఆశలు వమ్ము చేయకుండా పాలకవర్గం సక్రమమైన మార్గంలో పనిచేసి సమగ్ర సమాచారంతో సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. సొసైటీ నష్టపడితే మన కుటుంబం నష్టపడినట్లుగా భావించాలని ఆయన హితవుపలికారు. పునాది గాని కాల్వ కోసం తన శక్తులను గూర్చి ఈ ప్రాంత రైతులకు నీరు అందించడమే తన ఏకైక లక్ష్యమని ఆయన అన్నారు 16 కోట్లతో ఆరు చెక్ డ్యామ్ నిర్మించామని మరో చెక్ డ్యామ్ కు కొండగడపకు త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మోత్కూర్ బిక్కేర్ వాగులో చెక్ డాం నిర్మిస్తే రైతులకు పంటలు తాయని వారి ఆశలు చిగురించడమే నా ఏకైక లక్ష్యం అని అన్నారు. అక్రమంగా ధర్మ కంటాలో తప్పుడు తూకాలు దోపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కార్యదర్శిని ఆదేశించారు. పలువురు రైతులు మోత్కూర్ లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ధర్మ కంటాల వద్ద అక్రమంగా కొనుగోలు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా రైతులను మోసం చేస్తే సహించేది లేదని వారిపై కేసులు నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. తప్పుడు తూకాలు వేస్తూ రైతులను మోసం చేస్తున్న ధర్మ కంటాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మోత్కూర్ సహకార సంఘానికి 500 మెట్రిక్ టన్నుల గోదామును నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేయనున్నామని, మోత్కూర్ బిక్కేరు వాగు పై ఉన్న బ్రిడ్జి ను 70 కోట్ల రూపాయల నిధులతో త్వరలో శంకుస్థాపన చేస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మోత్కూర్ రాజన్న గూడెం రోడ్డు పనులను మరియు అంబేద్కర్ చౌరస్తా నుండి రిజిస్టర్ ఆఫీస్ వరకు రోడ్డు నిర్మాణం పనులను త్వరలో పూర్తి చేయించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ పద్మ స్థానిక తహసిల్దార్ జ్యోతి సింగిల్ విండో డైరెక్టర్లు డాక్టర్ జి లక్షీ మ్మ నరసింహా రెడ్డి బయని చంద్రశేఖర్ పద్మా రెడ్డి సీఈఓ లక్షి మ్మ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా నందిని పాలపొడి విక్రయం7 ప్లాస్టిక్ బ్యాగుల్లో పాలపొడి స్వాధీనం

. ఇద్దరిపై కేసు

ఆలేరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):



తెలంగాణలో విక్రయించేందుకు ప్రభుత్వ అనుమతి లేని నందిని బ్రాండ్ పాలపొడిని అక్రమంగా తరలిస్తూ, విక్రయిస్తున్న వ్యక్తిని ఆలేరు పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆలేరు ఎస్ఐ జి.ఉదయ్ కిరణ్‌కు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు పోచమ్మవాడకు చేరుకున్నారు. రాత్రి 7.45 గంటల సమయంలో పోచమ్మవాడకు చెందిన చిన్నం సిద్ధులు (44), రవాణా వ్యాపారం చేస్తూ, ఏడు నల్లరంగు ప్లాస్టిక్ బ్యాగుల్లో పాలపొడిని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బ్యాగుల్లోని ప్యాకెట్లను పరిశీలించగా అవి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 'నందిని' బ్రాండ్ పాలపొడిగా, ప్యాకెట్లపై 'నాట్ ఫర్ సేల్ ఫర్ అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంపై ఇద్దరు పంచులను పిలిపించి విచారించగా, చిన్నం సిద్ధులు తనతో పాటు చిట్టబోయిన దామోదర్ కలిసి నందిని పాలపొడిని సమీప గ్రామాల్లోని పనీర్ తయారీదారులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల ఎదుట వెల్లడించినట్లు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ ట్రేడ్ లైసెన్స్ లేదా అనుమతులు లేకుండా పాలపొడిని సరఫరా చేస్తూ అక్రమంగా లాభాలు పొందుతున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు పాలపొడిని స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు మాటూరు మైదానం ముస్తాబు

మోటకొండూర్, సెప్టెంబర్ 29, ప్రభాత వార్త;



మండల పరిధిలోని మాటూరు గ్రామంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్14 బాలబాలికల కబడ్డీ ఎంపిక పోటీలకు మాటూరు జెడ్పీహెచ్‌ఎస్ మైదానం సిద్ధమైంది. తుమ్మల కీర్తివర్ధన్ రెడ్డి సౌజన్యంతో తుమ్మల ప్రసూన రెడ్డి మెమోరియల్ ఛాంపియన్‌షిప్ పేరుతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం కబడ్డీ కోర్టులు, తాగునీరు, వైద్యం, వసతి వంటి సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ దశరథ్ రెడ్డి, క్రీడల కన్వీనర్ వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి మల్లేష్, కొరటి కంటి వినోద్ కుమార్ గౌడ్ , కొరటి కంటి వెంకట్ రమణ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి.

## వి బి జి రామ్ జి పథకం పనులు గుర్తింపు



**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

ఆత్మకూర్ ఎం మండలంలో ఉప్పల్ పహాడ్ గ్రామంలో మంగళవారం నాడు వి బి జి రాంజీ పథకం పనుల గుర్తింపు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఆవరణలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్, వేసి పనులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం బీరప్ప, ఏపీవో రమేష్ ,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, టెక్నికల్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాలెంల సెక్టార్‌లో ఘనంగా పోషణ మాస వేడుకలు

.సూర్యాపేట రూరల్,సెప్టెంబర్ 29( ప్రభాతవార్త ):

జాతీయ పోషణ మాస వేడుకల్లో భాగంగా సూర్యాపేట అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని బాలెంల సెక్టార్ ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం పరిధిలోని య ర్కారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "మన అంగన్వాడి - మన బాధ్యత" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోషకాహారం, తల్లి-శిశు ఆరోగ్యం, అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ ఎం. సుబ్బలక్ష్మి ్మ, పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం యొక్క విశిష్టత, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు సమతుల్య ఆహారం అందించాల్సిన అవసరం గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం, గుడ్లు, పప్పులు తదితర పోషకాహార పదార్థాల పోషక విలువలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను లబ్ధిదారులకు వివరించారు.కార్యక్రమంలో భాగంగా బాలెంల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పోషకాహారంతో కూడిన వివిధ రకాల వినూత్న వంటకాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. బాలామృతంతో తయారు చేసిన కేక్, వాటర్‌మెలన్ కేక్, బూరెలు, లడ్డూలు, కూరగాయలతో తయారు చేసిన పూరీలు, ఇతర పౌష్టికాహార వంటకాలను ప్రదర్శించారు. అందుబాటులో ఉన్న పదార్థాలతో రుచికరమైన, ఆరోగ్యకరమైన మరియు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో లబ్ధిదారులకు తెలియజేశారు."పోషకాహారం ప్రతి కుటుంబానికి చేరినప్పుడే



ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమవుతుంది" అనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా అందించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు కుటుంబ సభ్యులు పోషకాహారాన్ని తమ రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ కుంటిగోర్ల శీను ఉప సర్పంచ్ రెడ్డి నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, సూర్యాపేట అర్బన్ ప్రాజెక్టు సూపర్వైజర్లు నాగమణి, జ్యోతి, కళావతి, అంజలి వీరమ్మ బాలెంల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, లబ్ధిదారులు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి స్వర్ణలత కార్యక్రమాన్ని సమన్వయం చేసి, స్వయంగా పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## బాధిత గొర్రెల కాపరికి అండగా నిలిచిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

బీబీనగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త ):



భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు కేపాల్ వద్ద రైలు డీకొని సుమారు 350 పైగా గొర్రెలు మృతిచేందాయి.పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కృష్ణయ్యకు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కేపాల్-కొండమడుగు సమీపంలో గొర్రెలపై రైలు దూసుకెళ్లడంతో సుమారు 350 గొర్రెలు మృతి చెందడం అత్యంత బాధాకరం.ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి, ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడు కృష్ణయ్యను పరామర్శించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి తక్షణ అండగా నిలుస్తూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు రూ.1,00,000/ ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.బాదితులకు ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్ పదవీ విరమణ

తుర్కపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాత వార్త

ఎం. తుర్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఎం. శ్రవణ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 37 ఏళ్ల ప్రభుత్వ సేవ అనంతరం ఆయన పదవీ విరమణ చేశారు.శ్రవణ్ కుమార్ 37 ఏళ్ల క్రితం ఎం. తుర్కపల్లి మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ సేవలో చేరారు. ఉద్యోగ జీవితంలో ఎక్కువ కాలం, సుమారు 80 నుంచి 90 శాతం సేవలను ఎం. తుర్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలోనే అందించారు.ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు), సంబంధిత రికార్డులు మరియు కార్యాలయ పత్రాలను ఎప్పటికప్పుడు క్రమబద్ధంగా నిర్వహించడం ఆయన ప్రత్యేకతగా సహచరులు గుర్తుచేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, పారదర్శకతతో పనిచేసి అధికారుల, సిబ్బంది మరియు ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ఇంతకుముందు యాదాద్రి-భువనగిరి జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్‌గా కూడా శ్రవణ్ కుమార్ పనిచేశారు. ఆ సమయంలో మండల ప్రత్యేక అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఆధ్వర్యంలో వాసాలమర్రి గ్రామంలో దళిత బంధు పథకం అమలులో ఆయన కీలకంగా పనిచేశారు. ఈ పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఎస్సీ కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే విధానం ఉంది.వాసాలమర్రి గ్రామంలో దళిత బంధు పథకం ప్రారంభ దశలో 76 ఎస్సీ కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున సహాయం అందించేందుకు రూ.7.60 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఈ కార్యక్రమం ఎలాంటి వివాదాలకు తావులేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా శ్రవణ్ కుమార్ సేవలందించినట్లు సహచరులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు శ్రవణ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఆయన విశ్రాంతి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించడమే ప్రధమ లక్ష్యం

భువనగిరి రూరల్ ప్రభాత వార్త



సభ్యులు కుంభం సంఘం పరిధిలో రైతాంగ సమస్యలు పరిష్కరించడమే ప్రధమ లక్ష ్యంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి పిఎసిఎస్ ఆధ్వర్యంలో అనాజిపురం ఎస్వీ ఫంక్షన్ హాల్ లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధితో పాటు రైతుల సమస్యలు పరిష్కరించడమే లక్ష ్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు పక్కీరు కొండల్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, రైతులు,అధికారులతో పాటు గ్రంధాలయ చైర్మన్ ఆవేష్ చిస్తి , మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్, చందుపట్ల పిఎసిఎస్ చైర్మన్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఎల్లంల జంగయ్య, భువనగిరి పిఎసిఎస్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు మండల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి కసరత్తు

యాదాద్రి భువనగిరి, బ్యూరో, ప్రభాతవార్త;

:ఏళ్లుగా భర్తీకి నోచుకోకుండా మిగిలిన దివ్యాంగుల ఉద్యోగ రిజర్వేషన్ బ్యాక్‌లాగ్ ఖాళీలకు మోక్షం కల్పించే దిశగా జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా అర్హులైన దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల్లోని రోస్టర్ రిజిస్టర్లను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించింది.శాఖల వారీగా దివ్యాంగులకు కేటాయించిన పోస్టులు, ఇప్పటికే భర్తీ అయిన ఖాళీలు, మిగిలిన బ్యాక్‌లాగ్ పోస్టులు, రిజర్వేషన్ అమలు తీరును కమిటీ సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ అమలవుతోందా లేదా అన్నదానిపై ఆరా తీసి, భర్తీ కాకుండా మిగిలిన ఖాళీలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.దివ్యాంగుల రిజర్వేషన్ అమలులో ఎలాంటి లోపాలకు తావులేకుండా రోస్టర్ రిజిస్టర్లను నిబంధనల మేరకు నిర్వహించాలని సూచించారు. గుర్తించిన బ్యాక్‌లాగ్ ఖాళీల వివరాలను నిర్దేశిత నమూనాలో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ప్రత్యేక నియామక డ్రైవ్ ద్వారా ఖాళీల భర్తీకి తదుపరి చర్యలు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు కల్పించిన రిజర్వేషన్ హక్కులను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష ్యమన్నారు. శాఖల వారీగా రోస్టర్ రిజిస్టర్లను పరిశీలిస్తూ బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తిస్తున్నామని, అర్హులైన దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరిశీలనలో జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్ శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి పద్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, దివ్యాంగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు లేదా

### సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి రాంపాక నాగయ్య

మోత్కూర్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ నాగార్జున రైతు సేవా సహకార సంఘం 59వ సర్వసభ్య సమావేశంలో మాట్లాడనీయకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాంపాగ నాగయ్య ప్రశ్నించారు. మంగళవారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో రైతు సేవా సహకార సంఘ సభ్యులను రైతులను మాట్లాడనీయకుండా అడ్డుకోవడం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు తగదని ఆయన తీవ్రంగా విమర్శించారు. దత్తప్పగూడెం పెట్రోల్ బంక్ ను సీజ్ చేయాలని ఎమ్మెల్యే శాసించడం తగదని పెట్రోల్ బంకులో నిల్వ ఉన్న డీజిల్ పెట్రోల్ అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవడానికి ఆదేశించాలని ఆయన కోరారు. బి ఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందా కాంగ్రెస్ హయాంలో అవినీతి జరిగిందా చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ యాకూబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోమలు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు మానవుల విష్ణుమూర్తి, నేల కంటి శీను తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం

మోతె, సెప్టెంబర్29ప్రభాతవార్త..

పోషకాహారమే ఆరోగ్యానికిబలమని, పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని సీడీపీఓ శ్రీజ అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలోని రైతు వేదిక లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, తల్లులకు, పోషకాహారంపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లి పాల ప్రయోజనాలు, పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి అనురాధ,డాక్టర్ భవాని,ఎక్స్ టెన్షన్ అధికారులు జ్యోతి,లక్ష్మి ్మ, అంగన్వాడి టీచర్లు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

**మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్**

**గుండాల, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)**

: రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ విమర్శించారు. గుండాల మండలం సుద్దాల గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఇతర నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాకు సంబంధించిన వివరాలను నమోదు చేసే లాగ్‌బుక్ లేకపోవడంపై భిక్షమయ్య గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎన్ని గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నారనే వివరాలు కూడా ఆపరేటర్ వద్ద లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా తీరును పర్యవేక్షి ంచే వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా లో వోల్టేజీ సమస్యతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, విద్యుత్ సరఫరా అంతరాయాలతో పంటలకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే పంటల సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు విద్యుత్ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం రైతులను



ఇబ్బందులకు గురిచేస్తోందని భిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోతే ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని భిక్షమయ్య గౌడ్ హెచ్చరించారు. అవసరమైతే ధర్నాలు నిర్వహించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసిలు గడ్డమీద పండరి, మండడి రామకృష్ణారెడ్డి ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి . ఖలీల్ ,స్థానిక సర్పంచ్ గడ్డమీద మహోదయ, నాయకులు మోలాల్,బి. సుధాకర్ , కే.నగేష్, రాజయ్య, బిసు రవి తదితరులు పాల్గొన్నారు

## నానోఎరువులవినియోగంపై అవగాహన

**మద్దిరాల సెప్టెంబర్ 29 ప్రభాత వార్త: ;**

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు నానో ఎరువుల వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ నివేదిత మాట్లాడుతూ రైతులు యూరియా అడుగుపిండి కట్టలు అధిక మోతాదులో వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావని అదే నానో యూరియా నానో డిఏపి వాడినట్లయితే మొక్కలకు కావలసిన మోతాదులో తీసుకొని దిగుబడి అధికంగా వస్తుందని తెలియజేశారు రైతులు యూరియ డీఏపీ వాడకం తగ్గించి నానో ఎరువుల వినియోగానికి ముందుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త నరేష్ ఏ డి ఏ తుంగతుర్తి రమేష్ బాబు మండల వ్యవసాయ అధికారిని అనూష రూపీ అగ్రికల్చర్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**తుంగతుర్తి . సెప్టెంబర్ 29. ప్రభాత వార్త: ;**



అంగన్వాడి కేంద్రాల ద్వారా అందే పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ ప్రమీల అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగబండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించి ఆహార పదార్థాలు పౌష్టికాహారం ఉంటుందని దీన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటమ్మ, ఉప సర్పంచ్ ఎనగందుల లావణ్య ,అంగన్వాడీ టీచర్లు శోభ,జ్యోతి, అంజలి ఆశా కార్యకర్త రమ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సాక్ష్యాల సేకరణలో జాప్యం వద్దు

**త్వరితగతిన చార్జిషీట్లు దాఖలు చేయాలి.**

**జిల్లా ఎస్పీ కె. నరసింహ.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

కేసుల దర్యాప్తులో నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేసుల దర్యాప్తు పురోగతిపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బాలలపై నేరాలు, మోసం, దాడులు తదితర కేసులను ప్రత్యేకంగా సమీక్షి ంచారు. ఆయా కేసుల్లో దర్యాప్తు ఏ దశలో ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌కు గల కారణాలను పరిశీలించి, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. కేసులకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను సేకరించి భద్రపరచడంలో ఎలాంటి ఆలస్యం చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. దర్యాప్తులో చేపట్టిన ప్రతి చర్యను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిందితుల అరెస్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. చట్టపరంగా నోటీసులు జారీ చేయాల్సిన సందర్భాల్లో వాటిని కూడా ఆలస్యం చేయకుండా జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును పద్ధతి ప్రకారం దర్యాప్తు చేస్తూ బలమైన ఆధారాలతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, అవసరమైన దర్యాప్తు చర్యలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. బాలలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలను సకాలంలో చేపట్టాలని ఎస్పీ తెలిపారు. అలాగే మోసం, దాడులు తదితర కేసుల్లోనూ దర్యాప్తును వేగవంతం చేసి నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు త్వరగా న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష ్యమని ఎస్పీ పేర్కొన్నారు. కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలు, నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ప్రతి పోలీసు అధికారి తన పరిధిలోని పెండింగ్ కేసులపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ దర్యాప్తు పురోగతిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ రామారావు, జిల్లా నేర రికార్డుల విభాగం ఎస్సైలు, సమాచార సాంకేతిక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

**తుంగతుర్తి. సెప్టెంబర్ 29. ప్రభాత వార్త: ;**

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తహశీల్దార్ దయానందం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులు ఎంఈఓ లింగయ్యతో కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను సత్కరించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఆలేరు, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త)**




:రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘానికి సంబంధించిన పొదుపు, రుణాలు, ఎరువుల విక్రయాలు, ధాన్యం కొనుగోళ్లు, కమిషన్, గోదాముల్లో ఎరువుల నిల్వలు, ఇతర వ్యాపార లావాదేవీలు, బడ్జెట్ వివరాలను రైతులకు చదివి వినిపించారు.అనంతరం చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పాలకవర్గం, సిబ్బంది సమన్వయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. రైతుల సంక్షేమానికి సంఘం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూర్తాల మోహన్ రెడ్డి, వీరమల్లు, శీను, బొమ్మ కంటి లక్ష్మీ ్మనారాయణ, చెక్క వెంకటేష్, చాడ రాజు, యాదమ్మ, ముత్తయ్య, స్వరూప, జేనే భిక్షపతి, సర్పంచ్ ఇందూరు యాదిరెడ్డి, జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, కుమారస్వామి, రైతులు సుధాకర్ రెడ్డి, పిల్లల మరి శంకరయ్య, గాజుల దశరథ, వెంకటేష్,

# అనుమానంతో వేధింపులు

**రాజాపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త**

భర్త అనుమానంతో వేధింపులకు గురైన ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజాపేట మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై తక్కియొద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల ప్రకారం.. తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మాండ అంజనేయులు (60) కుమార్తె మమతకు రాజాపేట మండలం మల్లగూడెం గ్రామానికి చెందిన పసుపుల మల్లేష్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుమారు పది రోజుల క్రితం మల్లేష్ తన భార్య మమతపై అనుమానం వ్యక్తం చేస్తూ ఆమెను పుట్టింట్లో వదిలి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మల్లేష్ తన నలుగురు సోదరీమణులు, బావ జహంగీర్‌తో కలిసి మమత తల్లిదండ్రుల ఇంటికి వచ్చి కుటుంబ సభ్యుల సమక్షంలో పంచాయితీ నిర్వహించినట్లు తెలిపారు. పెద్దలు నచ్చజెప్పడంతో మమతను మల్లేష్ తిరిగి తన ఇంటికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.అయితే అప్పటి నుంచి కూడా మల్లేష్ మమతపై అనుమానంతో వేధింపులకు పాల్పడినట్లు ఆమె తండ్రి ఆరోపించారు. ఈ వేధింపులు భరించలేక సెప్టెంబర్ 28న సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య మమత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో తెలిపారు.తన కుమార్తె ఆత్మహత్యకు ఆమె భర్త మల్లేష్‌తో పాటు అతని సోదరీమణులు, బావ జహంగీర్ కారణమని అంజనేయులు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా.. రాగి ఉపేందర్ రావు బాధ్యతల స్వీకరణ.

**సూర్యాపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శ్రీ రాగి ఉపేందర్ రావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాగి ఉపేందర్ రావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు